# సంత్ నిరంకారి

ఆగస్టు 2011

ఆధ్యాత్మిక తెలుగు మాసపత్రిక

విడిప్రతి వెల రూ. 7/-

SANTNIRANKARI

AUGUST - 2011



SANT NIRANKARI TELUGU

# సంత్ నిరంకారీ

ఆధ్యాత్మిక తెలుగు మాసపత్రిక

AUGUST 2011 (ఏకధాటిగా 12 భాషలలో ముద్రింపబడుతున్నది)

సంపుటి : 14 సంచిక : 8

EDITOR
**Dr. K. GOPALA KRISHNA**
SUB-EDITOR
**K. BIKSHAPATHY**
PUBLISHER
**SANT NIRANKARI MANDAL**
6-2-970, Khairtabad
Hyderabad - 500 004
Ph : 23317679

**C.L. GULATI**
MEMBER INCHARGE
MAGAZINE DEPARTMENT
Sant Nirankari Mandal
Delhi - 110009
Phone : 011-47660200/224-225
Fax : 47660300
Web site : http:www.nirankari.org
E-mail : patrika@nirankari.org
snm@nirankari.com
Helpline : 011-47660360

**DTP & PRINTED AT**
**SRI LAKSHMI GRAPHICS**
Chikkadpally, Hyderabad

**Each Copy : Rs. 7/-**

**ANNUAL SUBSCRIPTION**
India / Nepal - Rs. 60/-
THREE YEARS SUBSCRIPTION - RS. 150/-
Asia / Middle East - Rs. 600/-
England : £10 Europe : ε15
America : $20 Canada / Austrila $ 25

**LIFE SUBSCRIPTION**
India / Nepal - Rs. 600/-
Asia / Middle East - Rs. 8000/-
England : £125 Europe : ε200
America : $225 Canada $ 300
Single Copy Rs. 7/-

## విషయసూచిక

1. సంపాదకీయం కె.గోపాలకృష్ణ .....2
2. శ్రీ గురువచనామృతం సద్గురు బాబాజీ .....4
3. చరణామృతం యొక్క మహిమ కమలా అరోడా.... 11
4. బాలవేదిక - అందరికన్న ధనవంతుడు రాధేలాల్ నవచక్ర ...13
5. చరిత్ర నిర్మాణం: యుగపురుష్ బాబా అనతార్‌సింగ్‌జీ... 14
6. ఆత్మస్మృతి ...వి. లక్ష్మీపతి రాజు ..16
7. దేహసిద్ధి సి.వి.యస్.ఎన్. వర్మా..18
8. ఎ.బి.సి. ఆఫ్ లైఫ్ కె.సుశీల..19
9. రక్షాబంధన్ పర్వదినం డి. బాలసరస్వతి...20
10. దుర్లభ విషయాలు కర్నాటి కవిత..21
11. ప్రేరక విభూతి సంత్ అమర్‌సింగ్‌జీ ఎస్.ఎన్.ఎమ్.పటియాలా
12. అమృతవాక్కు దాట్ల విజయకుమారి ..22
13. పవిత్ర ప్రేమకు పలకనిదేది వుండదు యస్. సీతామహాలక్ష్మి..25
14. కఠోపనిత్ - ముముక్షులైనవారు వి.నాగభూషణం...26
15. భక్తిగీతం సద్గురు తోడు లేములవాడ విజయకుమార్ ...28

రచయితల భావాలతో సంపాదకుడు ఏకీభవించడం తప్పనిసరికాదు.

సంపాదకీయం

# జీవన్ముక్తి

ముక్తి అనగా విడుదల, బంధనరాహిత్యం. జీవన ముక్తి. జీవించి యుండగా విడుదల కావటం, బంధనాలను తెంచుకోవడం. బ్రతికుండి ముక్తిని పొందడం జీవనముక్తి అనబడును. ముక్తి జనన మరణ చక్రము నుండి బయటపడటం. అజ్ఞానాంధకారము నుండి దివ్య ప్రకాశము వైపు రావడం. వేదాలలో తమసోమా జోతిర్గమయ అని సందేశం ఇయ్యబడింది. మోహ, మాయా, ఆశా పాశాల, అభిమాన - అహంకార, రాగ-ద్వేషాదుల భవబంధనాలను తెంచుకోవడము. జీవుడు అన్నిటినుంచి వైదొలగి తన స్వస్వరూపమైన సచ్చిదానందంలో నిలకడ కలిగి వుండుటకు సమయపు సద్గురువు శరణాగతి పొందుట అత్యావశ్యకమై ఉన్నది.

సంత్‌నిరంకారీ మండలి యొక్క ప్రామాణిక గ్రంథమైన సంపూర్ణ అవతారవాణి 197 మధ్యంలో ఇలా వర్ణింపబడింది.

పూర్ణగురువు నాకు లభించే,
రాకపోకడ తొలగినది.
సహజ అవస్థ నాకు లభించే,
కష్ట పడుట తొలగినది
ఆత్మరాణికి పతి ప్రభువు లభించే,
ఆవేదన అంత తొలగినది
ఈ ఒక్కని సద్గురు బోధ లభించె,
పఠన కీర్తన తొలగినది
ఆత్మకు పరమాత్మ లభించె,
దుఃఖ సంతాపము తొలగినది
అవతారనె గురుకృప తోటి,
క్షణములో కలయిక జరిగినది

షహన్‌షాహ్ బాబా అవతార్‌సింగ్‌జీ వారి ధర్మపత్ని జగత్ మాతా బుద్ధవంతీజీ, మరియు ప్రధాన్ లాభ్‌సింగ్‌జీతో అనేక భక్తజనులు స్వయంగా వారి సద్గురుని కృపతో బ్రహ్మజ్ఞానం పొంది గురుని ఆశయానుసారం జీవనయాత్ర జీవనముక్తితో కొనసాగించి, నేటి నిరంకారీ భక్తకోటికి ఆదర్శ పురుషులయ్యారు. 15 ఆగస్టున జగత్మాతాజీ, భాయి సాహెబ్ లాభ్‌సింగ్‌జీ బ్రహ్మలీనమయ్యారు. మొదట యుగప్రవర్తకుడు బాబాగురుబచన్‌సింగ్‌జీ మహారాజు 15 ఆగస్టుని షహన్‌షా జగత్‌మాతా మరియు గురుపూజా దివసంగా, కాలానుగుణ్యంగా యుగద్రష్ట సద్గురు బాబా హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్ ఈ దివసాన్ని ముక్తిపర్వంగా నామకరణం చేశారు.

దేహం ఇంద్రియాలు, బుద్ధి, చిత్తం అహంకారం బంధనాల్లో కట్టుబడి ఉంటాయి. ఆత్మజ్ఞానం పొందగానే దేహభ్రాంతి తొలగి జీవ-బ్రహ్మైక్య సంధానం (జీవనముక్తి) అవస్త

ప్రాప్తిస్తుంది. సద్గురువు మనకు బ్రహ్మజ్ఞానం తో పాటు జ్ఞానజ్యోతి దేదీప్యమానంగా వెలగాలని అనునిత్యం గురువు–గురుభక్తుల నిష్కామసేవ, బ్రహ్మ జ్ఞానసంతుల సత్‌సాంగత్యం మరియు నిరంతర తైలధార లాంటి ఏకేశ్వర నిరంకార పరమాత్ముని నామస్మరణ చేయాలని ఉపదేశించారు.

ఈ సద్గురు ఉపదేశాలు పంచప్రమాణాలు బ్రహ్మజ్ఞానం, ప్రేమ – మూడు 'స'లు, సత్‌సంగము–సేవ–స్మరణ, సర్వభూతదయ, సేవ పరహితము ఆదేశాలు పరనింద, ద్వేషం పీడన రహితము మనం పాటిస్తున్నామా లేదా మనకు మనం విశ్లేషించుకుంటే సమాధానం లభిస్తుంది. మనం బ్రహ్మజ్ఞానం పొందినప్పటికి గురువచనాలను పాటించకపోతే ఇంకా మనం జీవన్ముక్తులం కాలేదని తెలుసు కోవాలి.

– కె. గోపాలకృష్ణ


## విజ్ఞాపన

సంత్ నిరంకారీ ఆధ్యాత్మిక తెలుగు మాస పత్రిక

**వార్షిక చందా రూ.60/-  శాశ్వత చందా రూ.600/-**

**ఎమ్.ఓ. పంపవలసిన చిరునామా.:**

**ఎడిటర్, సంత్‌నిరంకారీ (తెలుగు) సంత్‌నిరంకారీ సత్సంగ్ భవన్,**

**6-2-970, ఖైరతాబాద్, హైదరాబాద్ -500 004.**

**డి.డి. పంపవలసిన చిరునామా:**

**సంత్ నిరంకారీ మండల్**

**హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ - 500 004.**

***రెన్యువల్ :*** *ప్రతి సంవత్సరం వార్షిక చందా రెన్యూవల్ జనవరి నుంచి డిసెంబర్ వరకు చెల్లించాలి. మనియార్డర్ ఫారం మీద సరైన ఇంటి అడ్రస్,* ***టెలిఫోన్ నెంబర్*** *పోస్టల్ కోడ్‌తో సహా తెలుపగలరు. రెన్యూవల్ చేయకపోతే పత్రిక ఆగిపోతుంది.*

***సభ్యులకు గమనిక: ఏ కారణము చేతనైనా మీకు పత్రిక అందనపుడు, చిరునామా మారినపుడు సభ్యత్వము రెన్యువల్ చేయునపుడు సరైన చిరునామాతో మీ చిట్ నెంబర్, టెలిఫోన్ నెంబరు తప్పక వ్రాయగలరు.***

*మీ రచనలు కాగితానికి ఒకవైపే స్పష్టంగా మార్జిన్ వదిలి అర్థం అయ్యేలాగా గుండ్రని అక్షరాలతో రాసి పంపగలరు.*

*వ్యాసాలు, గీతాలు నిరంకారీ మిషను సిద్ధాంతాలు, సద్గురు ఉపదేశ ఆదేశాలు సమయపు సద్గురుని ద్వారానే బ్రహ్మజ్ఞాన ప్రాప్తి, మానవత్వము, ప్రేమ, విశ్వమానవ సోదరత్వం మొదలగు అంశాలు కలిగియుండాలి.*

# శ్రీ గురువచనామృతం

- సద్గురు నిరంకారీ బాబాజీ



(24 ఏప్రిల్ 2011 ఆదివారం నాడు మానవ ఐక్యతా దినము సందర్భంగా సమాగం మైదానంలో సమావేశమైన వేలమంది భక్తులనుద్దేశిస్తూ సద్గురు బాబా హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్ గారు ఇలా అన్నారు.)

సంత్ జనులారా, ప్రేమతో అనండి!

ధన్ నిరంకార్

సంత్ జనులారా, మానవ ఐక్యతా దినం సందర్భంగా మీరంతా ఇక్కడ సమావేశం అయ్యారు. మానవ ఐక్యత కొరకు ఎందరో సంతులు, మహాత్ములు, గురువులు, పీరులు, అవతారపురుషులు తమ తమ బలిదానాలను ఇచ్చారు. వారందరికీ నేడు మనం సమర్పితమౌతూ వారి జీవితాలలో మనం ప్రేరణను పొందుచున్నాము. వారి సిద్ధాంతాలను, వారి బోధలను మనందరం అనుసరించి ఆచరించాలి. తద్వారా మానవత్వాన్ని మరింత సుదృఢం చేస్తూ ఉన్నత శిఖరాలకు చేర్చాలి. మహాపురుషులు నిరంతరం ఇదే ప్రయత్నంలో ఉంటారు. మహానుభావుల బలిదానాలను, త్యాగాలను సదా స్మృతియందుంచు కుని సమాజానికి ఇదేవిధంగా హితమును చేకూరుస్తూ ఉత్సాహంగా ముందుకు సాగుచుంటారు. ఇదే ఉత్సాహమును, భావమును ఇతరులకు కూడా అందిస్తూ ఉంటారు. ఎన్నెన్నో రకాలుగా, ఎన్నెన్నో విధాలుగా, అంధకారం లోకంలో అలముకొని ఉంది. ఈ అంధకారమును తొలగించి వేయుటకు, మానవుల్లో జాగృతిని తేవడానికి, భ్రమలను, భ్రాంతులను బాపుట కొరకు, హృదయాలలో, భావాలలో వాస్తవాన్ని స్థిరం చేయుట కొరకు మహాత్ములు ఈ లోకంలో ఈ మానవులకు, ఈ మానవజాతికి ఎంతో చేశారు. అదియేకాలమైనా కానివ్వండి, అది సత్యయుగమై ఉండవచ్చు. త్రేతాయుగమై ఉండవచ్చు, ద్వాపరంకావచ్చు లేదా కలియుగం కావచ్చు. యుగం ఏదైనా సరే ఆవరించిన అంధకారజ్ఞానం ఏ రూపంలో ఉన్నా సరే మహాత్ములు, గురువులు, పీరులు, అవతారుపురుషుల యొక్క లక్ష్యం మాత్రం, మానవులు తమ లక్ష్యాన్ని చేరాలనే తపించారు. మానవులు తమ ఆత్మోద్ధరణ చేసు కోవాలి. తమ మూలమును తెలుసుకోవాలి. మోక్షానికి అర్హుడు కావాలి. ఇలా మానవులంతా తమ తమ జీవనయాత్రను కొనసాగించాలని కోరుకున్నారు.

ఈ రోజు ఇక్కడ మానవత్వమును గురించిన ప్రస్థావన వచ్చి, మానవత్వం గురించి మాట్లాడుకుంటున్నాము. మానవత్వమును చులకన చేసి, బలహీనపరిచి విచ్ఛిన్నం చేసేవారు ప్రతి యుగములోనూ ఉన్నారు. అలాంటివారు మానవత్వపు మార్గాన్ని విడిచి రాక్షసమార్గాన్ని అవలంబిస్తారు. ఇలాంటివారు ఈ యుగంలో కూడా ఇప్పటికి మనకు కనబడుతారు. వీరి హృదయాల్లో మానవులపట్ల దయా, కరుణ, ప్రేమ మచ్చుకు కూడా కనబడదు. అహంకారంలో మునిగి అడ్డుగోడలు నిర్మిస్తారు. మానవుల మధ్య దూరాన్ని సృష్టిస్తారు. ఈ దూరాలను మరింత పెంచుతుంటారు. ఇదేపనిగా జీవించేవారు సమాజం అడుగడుగునా కనబడతారు. కాని మహాపురుషులు, సంతుజనులు మానవుల మధ్య ఏర్పడిన ఈ దూరాలను చెరిపి, మనిషిని, మనిషికి దగ్గర చేసి బోధ చేస్తారు. సత్యమునే అవగతం చేయిస్తూ వచ్చారు. ఇంగ్లీషులో చెప్పబడినట్లు – "If god is thy father,

man is thy brother". ఒకవేళ భగవంతుడు మనకు తండ్రియైతే మానవులంతా నీకు తమ్ముళ్ళు లేదా అన్నలన్నమాట. పరమాత్మ పరమపితా కదా! ఈయన పట్ల విశ్వాసం ఉంది కదా! ఉంది. మనందరం ఈ విషయాన్ని నమ్ముతాము. పరమాత్ముని పట్ల విశ్వాసం ఉంది. ఈ విషయం నిజమైనప్పుడు మానవుడే మానవుని మధ్య దూరాన్ని సృష్టించడానికి కారణమేమిటి? ఎందుకు మానవుడు మానవుల మధ్య వైరమును పెడుతున్నాడు? ఇది సరైనది కాదు. కావున మానవుడు Universal Brotherhood (విశ్వమానవ సోదరత్వము) గురించి మాట్లాడినప్పుడు విశ్వఏకత్వం అనే విషయం ప్రస్తావన కొస్తుంది. విశ్వంలో ఉండే మానవులంతా భగవంతుని బిడ్డలైనప్పుడు అందరూ అన్నదమ్ములే కదా. కావున విశ్వఏకత్వము కావాలి. ప్రపంచంలోని ప్రతిదేశంలో మానవులుంటున్నారు. కావున మానవ ఐక్యతా అన్నప్పుడు విశ్వఐక్యతా అనే భావం కూడా వస్తుంది. ఇది కూడా జరగాలి. ఇలాంటి మానవ ఐక్యత కోసమే మహాత్ములు ప్రతియుగంలో ఇలాంటి ఆదేశాలు, ఉపదేశాలు చేశారు. వారి జీవితాలు మానవ ఐక్యతకోసమే అంకితమయ్యాయి. సాధువులు, మహాత్ములు మానవులకు ఒక వెలుగును ప్రసాదించారు. ఈ వెలుతురులోనే మానవులంతా ప్రకాశవంతులుగా మారాలని అభిలషించారు.

ఈ రోజు మనందరం బాబా గురుబచన్‌సింగ్ మహారాజ్ గారిని వారి త్యాగాలను, వారి యొక్క బోధనలను స్మరించుకొంటున్నాము. వారు వారి యావజ్జీవితము ఇందుకోసమే సమర్పించారు. ఒక కొడుకుగా, ఒక శిష్యునిగా, ఒక బాధ్యత గల మార్గదర్శిగా ఇలా వివిధ రూపాలలో బహుచక్కగా వారు వారి బాధ్యతలను నిర్వర్తిస్తూ మార్గదర్శకత్వం చేసి నిరూపించారు. మానవజాతికి వారి జీవితము ఒక చక్కని సందేశం. చివరకు మానవ ఐక్యత కొరకు వారి జీవితాన్ని బలివేదికపై సమర్పించారు.

మానవ ఐక్యతా యజ్ఞంలో వారు చేసిన త్యాగాలను, బలిదానాలను చూసి, తలచుకుంటుంటే, మన శిరస్సులే వంగిపోతుంటాయి. వారు వారి ప్రతి పాత్రను చక్కగా నిర్వర్తించారు. నిష్ఠా, ఏకాగ్రత, ఉత్సాహం, తన్మయత్వం వారిలో మెండుగా వుండేవి. గురువు యొక్క పరివారంలో జన్మించినప్పటికీ గురువుగారికే కొడుకైనప్పటికీ ఒక కొడుకుగా తన కర్తవ్యంగా తను స్వయంగా తన రెండు చేతులా కష్టపడి తన ధర్మాన్ని నెరవేర్చాడు. తండ్రికి కొడుకుగా తన పాత్రను ధర్మబద్ధంగా పోషించాడు. ఒక శిష్యునిగా తన తండ్రి తన గురువు అయినటువంటి బాబా అవతార్‌సింగ్‌జీ మహారాజ్ గారు ఏ పని ఆదేశిస్తే ఒక శిష్యునిగా బాబాజీగారు అది శిరస్సు వంచుకొని తక్షణమే చేసేవారు. ఎటు ఆజ్ఞ అవుతే అటు ముఖం తిప్పేవారు. గురువు ఆదేశ పాలన కోసం నిరంతర సంసిద్ధులై ఉండేవారు. ఆ తరువాత గురువుగారి ఆదేశానుసారం తన భుజస్కందాలపై వేసుకొన్న మిషన్ బాధ్యతను తానెలా నెరవేర్చాలో, కర్తవ్యపాలన ఎలా చేశారో ఈ రోజు మనముందు ప్రత్యక్షంగా ఉంది. అవసరాన్ని బట్టి యేయే నిర్ణయాలు తీసుకోవాలో తీసుకున్నారు. మిషన్‌కు అవసరమగు దిశను ఇచ్చారు. దృఢం చేశారు. వారు తమ జీవితాధారంగా తయారుచేసిన మిషన్ రాబోవు తరాలకు ఒక ఆధారంగా మారింది. ఈవిధంగా

బాబాగురుబచన్‌సింగ్‌జీ గారు జీవితాన్ని, స్మరించడం జరిగింది. చాలామంది చాలావిధాలుగా పాటలుగా తరాలకు ఒక ఆధారంగా మారింది. ఈవిధంగా బాబా గురుబచన్‌సింగ్‌గారు జీవితాన్ని, స్మరించడం జరిగింది. చాలామంది చాలా విధాలుగా పాటలుగా, కవితలుగా, వ్యాఖ్యానాలుగా ఇలా రకరకాలుగా వారి గుణములను పాడటం జరిగింది. వారికి సమకాలికులు, వారితో సమయాన్ని గడిపినవారు, వారి తరువాతి తరంవారు, మిషన్‌తో సంబంధమున్నవారు ఇలా అందరూ వారి గుణములను గానం చేశారు. బాబాజీగారి జీవితం అలాంటిది కావున వారి బోధనలు కూడా నిరంతరం స్మరించదగినవి. వారి సరళ స్వభావం. వారు ఎప్పుడు కూడా నేనధికుడనని భావించేవారు కాదు. ప్రతివారిలో సహజంగా, అతిదగ్గరగా వారి హృదయాల్లో చొచ్చుకుపోయి సంభాషించేవారు. వారికి దగ్గరగా ఉండేవారు ఈ విషయాన్ని బాగా ఎరుగుదుము. ఒకకవి కల్పన కాదు. వారు పొందిన అనుభూతిని వారి మాటల్లో వ్యక్తపరిచారు. ప్రతి వారి హృదయాలు ఈ విషయాన్ని చెబుతాయి. బాబాజీగారి జీవితం అలాంటిది కావున ప్రతి వారి మాటల్లో ఈ భావన వ్యక్తమవుతుంది. బాబాజీగారు వ్యతిరేకతను, కఠినములను, ఉద్రిక్తతలను సంఘ వ్యతిరేక తుఫానులను కూడా చాలా దృఢచిత్తముతో ఎదుర్కొన్నారు. ధైర్యంగా ఎదురు నిలబడి ముందుకు సాగారు. అంధకార మేఘాలు అజ్ఞాన చీకట్లు యుగయుగాల తరబడి కమ్ముకుని ఉన్నాయి. అజ్ఞానులు కర్మకాండలలో పీకలలోతు పూడుకుపోయి ఉన్నవారు గురువులపై మహాత్ములపై, అవతార పురుషులపై అఘాయిత్యాలు చేస్తూనే ఉన్నారు, ఉంటారు కూడా. అజ్ఞానాన్ని, అసత్యాన్ని ఆధారం చేసుకుని సాధులను, మహాత్ములను ఇబ్బంది పెడుతుంటారు. గుడ్‌ఫ్రైడేను కూడా మనం జరుపుకుంటున్నాము. యేసుక్రీస్తును అనేకవిధాలుగా బాధించిన విషయం మనందరికి తెలుసు. శిలువపై వేలాడదీసిన ఆ దృశ్యం ఆ హింస మనలను నేటికీ కలచివేస్తుంది. మన స్మృతిపథంలో నుండి తొలగి పోదు. ఆకాలం నాటి ప్రభుత్వం, ప్రజలు అసత్యంపై ఆధారపడి అజ్ఞానం మూలాన నిర్దయతో రాక్షసత్వాన్ని ప్రదర్శించారు. నేడు కూడా అసత్య, అజ్ఞానాంధ కారంతో, భ్రమలతో, భ్రాంతులతో అనేక దురాగతాలు కొనసాగిస్తున్నారు. ఇతరులను కూడా ఈ కూపంలోకి నెట్టిపడేస్తున్నారు. ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ విషపు ప్రవృత్తే కనబడుతుంది. ఇలాంటివారు మానవులను ప్రేమకు, సహనానికి దూరంచేస్తున్నారు. అడ్డుగోడల నడుమ బంధిగావిస్తున్నారు. భ్రమలు, భ్రాంతులు గొలుసులతో కట్టి పడేస్తున్నారు. ఈ నాటికీ కూడా ధర్మం స్థితి ఇలాగే ఉంది. కర్మకాండలు – మమకారం, కోరికలు, కర్మకాండలు, అజ్ఞానం–జ్ఞానం ఈ వ్యవహారాలు నిరంతరం కొనసాగుతూనే వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మానవత్వమును సుదృఢం చేయుట ఒకవైపు, మానవత్వానికి కళంకం తేవడం మరోవైపు. ధర్మానికి సత్యరూపం ఇవ్వటం ఒకవైపు, ధర్మాన్ని, అవతారపురుషులను అవమాన పరిచి నిందించటం మరోవైపు కొనసాగుతూనే ఉన్నాయి.

మహాత్ములు, గురువులు, అవతార పురుషులు మానవత్వమునే నిజమైన ధర్మంగా భావించారని ఈ

రోజు మనందరము ఇక్కడ మాట్లాడు కుంటున్నాము. ఈ నిజధర్మమార్గంపై నడిచే వారే నిజమైన మానవులని, నిజమైన ధార్మికులని పిలవబడతారు. కాబట్టే ఈనాటి మానవత్వము, మానవ ఐక్యతను గురించి మాట్లాడుచున్నాము. ఈ మానవ ఐక్యత గనుక లేకుంటే మానవునికి సుఖమే లేదు. శాంతే లేదు. "If you say loudly and wish for peace, peace can never be there is there is no brotherhood" శాంతి! శాంతి! యని బిగ్గరగా అరిచినప్పటికీ శాంతి సంభవం కాదు. సోదరత్వం కనక లేకుంటే శాంతి రానేరాదు. జాగృతం రానంత వరకు మానవత్వం సిద్ధించదు. అనుభూతి కాజాలదు. జాగృతి రానంతవరకూ శాంతి, సుఖము మానవునికి లభించనే లభించవు. శాంతి కొరకు మనం ప్రార్థిస్తున్నట్లయితే ముందుగా మానవ ఐక్యత రావల్సిన అవసరము ఉంది. కేవలం దేశంలోనే కాదు, మొత్తం విశ్వంలో మానవ ఐక్యత రావల్సిన ఆవశ్యకత ఉంది. అందుకే మహాత్ములు, సంతులు, భక్తులు ఈ విషయాన్ని నిరంతరం చెబుతూ వస్తున్నారు. ఓ మానవుల్లారా! కేవలం మీరు మాత్రమే మానవత్వాన్ని స్థాపించవలసిందే. నీదే బాధ్యత. నువ్వు చాలా పనులు చేశావు. కాని చేయవలసిన పనిమాత్రం ఇంకా చేయలేదు. మానవుల మధ్యసమీపాన్ని స్థాపించలేదు. ఈ దిశగా అడుగులు వేయలేదు. దూరాలను మాత్రమే పెంచావు. మానవునికి మానవుణ్ని దగ్గర చేర్చలేదు. ఒకరికి ఒకరి మధ్యన దూరం పెరుగుతూ పోతుంది. లక్షల కొలది మైళ్ళు ప్రయాణం చేసి నువ్వు చంద్రునిపైకి చేరావు. ఇతర గ్రహాలపైన కూడా కాలు మోపావు. ఇంత సుదీర్ఘ దూరాన్ని నువ్వు చేరగలిగావు కాని మానవ హృదయాల మధ్య ఏర్పడిన దూరాన్ని మాత్రం చెరపలేకపోయావు. ఈ దూరం లక్షల మైళ్ల దూరమేమీ కాదు. కేవలం నీ హృదయాంతరాల దూరం మాత్రమే. ఈ దూరాలను చెరిపివేయనంత వరకు, తగ్గించుకోనంతవరకు సుఖము, శాంతి, ప్రశాంతత సాధ్యం కానేకాదు. కావున ఓ మానవా! నువ్వు ప్రప్రథమంగా మానవ హృదయాల మధ్యన ఏర్పడిన దూరాన్ని దూరం చేసుకో. గురువులు, మహాపురుషులు, అవతారపురుషులు ఈ విషయాన్నే బోధించారు. ఇలాంటి నిర్దేశాన్ని ఇచ్చారు.

మనిషికి మనిషికి మధ్యన ఏర్పడినటువంటి ఈ దూరాన్ని సంపూర్ణంగా రూపుమాపివేయటానికి ఈనాటి ఈ విషయాన్ని అందరూ ఇక్కడ పదేపదే ప్రస్తావిస్తున్నారు. మానవ ఐక్యతను వక్కాణిస్తున్నారు. మహానుభావులు బహువిధాలుగా ప్రయత్నించారు. కాని ఈ విషయం కొందరికి బోధపడలేదు. తత్ఫలితంగా అజ్ఞానంతో కూరుకుపోయి మహాత్ములను బలిగొన్నారు. కాని సత్యం బోధపడినటువంటి మహాపురుషులు మాత్రం మార్గం వదలలేదు. సిద్ధాంతాలను మరువలేరు. ప్రేమను త్యజించలేరు. వైరము, ఈర్ష్య మార్గాలను అనుసరించక మానవతా విలువలను రక్షించుకుంటూ మహాత్ముల బోధనలను అనుసరిస్తూ వారి ఆశయసాధనలో సహకరిస్తూ వచ్చారు. దాసుడు (నేను) చెప్పినట్లు ఇలాంటి భక్తులు ప్రతియుగంలోను, ప్రతికాలంలోను మానవతను పరిరక్షించడంలో సహకారాన్ని అందిస్తూ వస్తూనే ఉన్నారు. ఈ సమయంలో కూడా బాబా గురుబచన్‌సింగ్‌గారు, చాచా ప్రతాప్‌సింగ్‌గారు వారి

బలిదానాన్ని ఇచ్చారు. అలాగే ఈ సత్యమిషన్ కోసం ఇంకా అనేకమంది వారి ప్రాణాలను బలిగా పెట్టారు. వారందరినీ కూడా ఈ రోజు మనం స్మరిస్తున్నాము. వారెప్పుడూ కూడా ఈ సిద్ధాంతాల పట్ల, విశ్వాసాల పట్ల ఇసుమంతైనా తడబడలేదు. వెనకడుగు వేయలేదు. ఇలాంటి మహాపురుష కుటుంబ సభ్యులు కూడా ఈ మార్గంలో వెనుకడుగులు వేయలేదు. వారు వారి విశ్వాసాన్ని మరింత ధృఢం చేసుకొని ముందుకు కొనసాగుచున్నారు. ఇతరులకు ప్రేరణనిస్తూ మార్గదర్శులుగా నిలబడినారు. వాస్తవానికి ఇలాంటి క్లిష్ట సమయాల్లో సహజంగానే విశ్వాసం సడలిపోతుంది. ఇటు అటు దొర్లిపోయే అవకాశం ఉంటుంది. కాని ఈ పరివారాల వారి దృఢ సంకల్పాలు, విశ్వాసాలు బలమైనవిగా ఉండటం వలన ఇతరులకు ప్రేరణ లభించింది. అట్లాగే వారు కూడా మరింత బలపడినారు. బాబా గురుబచన్‌సింగ్‌జీ మహారాజ్‌గారి బోధనలు, వారు నేర్పిన పాఠాలు, శాంతి, సహనశీలత్వం గుణాలు వీరందరిలో బాగా నాటుకుపోయిన కారణాన వీరంతా ఒక దశ వరకు వీరి వెన్నంటి ఉండి ప్రేమను, సహనాన్ని నింపింది. ఇవన్నీ కలిసి ఈ రోజు ఈ మిషన్‌ను ఇంత విశాలరూపంగా మార్చినవి. దీనికంతటికి ఈ మహాపురుషుల యోగదానాలు, కృషి, బాబాజీ బోధనల ఆచరణయే ప్రధాన ఆధారం. బాబా గురుబచన్‌సింగ్‌జీ గారు ఆశించినట్లు – ఈ మిషన్ యేదో ఒక ప్రాంతానికి మాత్రమే పరిమితం కారాదు. యేదో భాషకు మాత్రమే పరిమితము కారాదు. యెక్కడ కూడా ఎలాంటి సంకీర్ణతలు, పరిమితములు చోటు చేసుకోరాదు. ఇక్కడ ప్రతి వారిని హృదయానికి హత్తుకొని కౌగిలించుకోవాలి. ఇలాంటి ఆశయాలు నెరవేరటానికి లక్ష్యాలు సిద్ధించడానికి మహాపురుషులు నిరంతరం సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నారు. ఇంతటి సహాయ సహకారాలు ఉండబట్టే ఈ రోజు ఈ మిషన్ ఈ రూపం సంతరించుకున్నది. ఇంత విశాల సేవలను సమాజానికి అందించగలుగుచున్నది. మిషన్ సహాయాలు అంటే ఈ మహాత్ముల సహాయ సహకారాలే అన్నమాట. ఇంతటి అమూల్య సహకారం ఈ మిషన్ ద్వారా సమాజానికి, సంఘానికి మహాపురుషులు అందిస్తున్నారు. ఇందులో భాగంగానే మహాత్ములు వారి వారి సేవలను, తనువు, మనసు, ధన రూపాల్లో అందిస్తున్నారు. ప్రచారం రూపంలో, రక్తదానం రూపంలో ఇలా అనేకవిధాలుగా మహాపురులు దుఇక్కడ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అలాగే సంవత్సరం పొడవునా వివిధ ప్రదేశాల్లో, ప్రాంతాల్లో ఖచ్చితంగా ఉంటుంది. ఈ కార్యక్రమాలు, ఈ సేవలు ఒకసారి కళ్లతో చూసినవారు వెంటనే ప్రభావితులై ఆకర్షితులవు చున్నారు. దాసుని భావన ఏమిటంటే మనం షహన్‌షాహ్ గారి గురించి మాట్లాడినా, బాబా బూటాసింగ్‌గారి గురించి మాట్లాడినా, లేదా బాబా గురుబచన్‌సింగ్‌గారి జీవితమును ప్రస్తావించినా వారి వారి ఆశయాలను బలిదానాలకు అనుగుణంగానే మనందరం సహాయ సహకారాలను అందిస్తున్నాము. వారి ఆశయాలను మరింత బలంగా చేస్తున్నాము. సంత్ జనులారా! వారి బోధనలు, ఉపదేశాలు, ఆదేశాలు, బలిదానాలను ఆచరించి, అనుసరించటం మనందరి కర్తవ్యం అవుతుంది కనుక భగవంతుడు

మందరికి ఈ మార్గంపై నడిచే బలాన్ని ఇవ్వాలి. ఇదే నా ప్రార్థన. ఎక్కడ కూడా ఎలాంటి సంకుచిత భావాలు రావొద్దని, ఎక్కడా కూడా ఎలాంటి మార్పు రాకుండానే ఇదేవిధంగా ముందుకు కొనసాగు గాక.

ఒకవైపు మహానుభావుల ఈ మహాత్యాగాలు, బలిదానాలు. మరోవైపు మన అనైక్యత. చిన్న చిన్న విషయాలకు విడిపోవడం ఒక చిన్న మాటకే హృదయాలను దూరం చేసుకోవడం. గురుశిష్యుని అవమానపరచటం. తోటి శిష్యున్ని నిరాదరించటం తగదు. ఒకవైపు ఎంతో విశాలత్వం, మహాత్ముల బలిదానం.మరోవైపు దానికి విపరీత వ్యతిరేకత, ప్రతికూల అవస్థ దీనివలన మనం ఏం చేస్తున్నామో ఒక్కసారి ఆలోచించాలి. మనం మన మహానుభావుల త్యాగాలకు విలువనిస్తున్నామా? మన హృదయాల్లో వాటికి విలువ వున్నదా? మనం సమాజం నుండి ఇది ఆశించలేము. మొదట్లో చెప్పినట్లులోకం దీనిని అర్థం చేసుకోదు. వారు కూడా లోకంలో ఒక భాగమే అయినా అర్థం కాని వారు వాటిని గౌరవించరు. ఆదరించరు. ఆ త్యాగాలు, ఆ బలిదానాలు నిరర్థకమే అవుతాయి.

దానునికి (నాకు) ఇప్పుడే ఒక విషయం గుర్తుకొచ్చింది. టి.వి.లో వార్తలు చూస్తుంటాను. రెండు రోజుల క్రితం వార్తలు చూస్తూండగా ఒక క్రికెట్ ఆటగాడు మ్యాచ్‌లో Century కొట్టాడు. కాని టీమ్ ఓడిపోయింది. ఈ వార్త చదువుతున్న వాడు ఇలా అంటున్నాడు. Although this player has made a century but still the team lost because rest of the members of the team, they did not perform well ఈ ఆటగాడు సెంచరీ చేశాడు అయినా కూడా టీమ్ ఓడిపోయింది. కారణం మిగతా ఆటగాళ్ళు సంతృప్తికరంగా ఆడలేకపోయారు ఒక సెంచరీ నమోదు అయినా కూడా అపజయం తప్పలేదు. మిషన్ విషయంలో కూడా ఇలా జరగరాదు. ఒకరు ఇద్దరిచే బలిదానాలు, త్యాగాలు చేస్తే మిగతావారు వారి త్యాగాలను తపస్సులను అనుసరించి, గుర్తించివారి బోధనల అనుసారం అందరూ కలిసి కృషి చేయవలసిన అవసరం ఉంది. గురుశిష్యుని ద్వారా గురుశిష్యుడు సత్కరింపబడాలి. పదవులని, హోదాలని పరుగెత్తరాదు. తనకు తాను నమ్రతగా నడుచుకుంటూ మిషన్ యొక్క విశ్వాసాలతో దృఢపడుతూ, ఈ జ్ఞానంపై, ఈ నిరాకారంపై స్థిరం కావాలి. మానవత్వపు విలువలకు దూరం కాకుండా, మరింత బలపడుతూ ముమ్ముందుకు సాగిపోవాలి. మానవైక్యతను సాధిస్తూ నడవాలి. సహకరించాలి. ఈవిధంగా ముందుకు సాగాలి. ఇవే నా శుభాకాంక్షలు. ఇదే నా ప్రార్థన. ఇంకా అధికంగా మాట్లాడకుండా, ఇదే ప్రార్థన చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

సాధు సజ్జనులారా, ధన్ నిరంకార్.

***సమర్పణ : హర్జీత్ నిషాద్***

***అనువాదం భిక్షపతి***

# చరణామృతం యొక్క మహిమ

- కమలా అరోడా, హైదరాబాద్

చరణామృతం యొక్క మహిమను గూర్చి ప్రాచీన కాలం నుండి చెప్తూ ఉంటారు. ప్రతి యుగంలోను మహాత్ములు మరియు జిజ్ఞాసువులు, ఋషులు, మునులు దైవీయ సంపన్నుల చరణామృతమును తయారుచేసి స్వీకరించేవారు. త్రేతాయుగంలో శ్రీరామచంద్రుణ్ణి యజ్ఞ రక్షణార్థం ముని విశ్వామిత్రుడు తీసుకెళ్తున్నప్పుడు, మార్గమధ్యంలో ఋషి గౌతముని శాపానికి గురియైన అహల్య రాయిగా మారినది. రాముని చరణ ధూళి సోకి తన వాస్తవిక రూపం దాల్చింది. రాముని దర్శనం పొంది మోక్షపదవిని పొందింది. ఈ విధంగానే రాముడు 14 సంవత్సరాలు వనవాసం చేయటానికి నదిని దాటటానికి ప్రయత్నించినప్పుడు గుహుడు నదిని దాటించడానికి ముందు రాముని చరణాలను కడిగినాడు. చరణామృతం స్వీకరించి నదిని దాటించాడు. శ్రద్ధతోటి తయారుకాబడిన సద్గురువుల చరణామృతం, అమృత సమానంగా జీవితాన్ని ప్రసాదిస్తుంది. సద్గురువు నిరంకార పరబ్రహ్మ బ్రహ్మ యొక్క సాకార రూపుడు. సద్గురువు యొక్క సర్వశక్తులు చరణామృతంలోకి వస్తాయి. శ్రద్ధతో స్వీకరించబడి నపుడు, మనసులోని వికారాలు దూరమై, సాకారాత్మక ఆలోచనలు కలుగుతాయి. శరీరం నిరోగం అవుతుంది. ఏ మహాత్ముని చరణామృతం తీయబడుతోందో వారి ధ్యానము గురుచరణాలలో యోగం అయి వుండాలి. చరణామృతం తీసేవారు కూడా గురుచరణామృతమును తీసుకుంటున్నామని మనస్ఫూర్తిగా భావించాలి. చరణామృతము స్మరణ చేస్తూ తీయాలి. పవిత్ర గురువాణిలో చరణామృతము యొక్క మహిమను వర్ణిస్తూ

**చరణ్ సాథ్ కె ధోయే దోయే పీయే**
**అర్ప్ సాథ్‌కో అపనా జీయో**
**సాథ్‌కీ ధూళీ కరో ఇస్నాన్**
**సాథ్ ఊపర్ జాయో కుర్బాన్**

సంతుల చరణామృత మహిమను గూర్చి రామాయణంలో కూడా వర్ణించారు. శ్రీరాముడు వనవాసంలో ఉన్నప్పుడు శబరిని కలిసాడు. ఆమె ఆటవిక జాతికి చెందిన స్త్రీ, ఆమె రాముని యెడల అధిక ప్రేమ భక్తి కలిగి ఉండేది. కాని నిమ్నజాతికి చెందిన స్త్రీ కావటం వలన ఋషులు, మునులు ఆమెను చీదరించుకొనేవారు. శ్రీరామునికి తన భక్తులను నిరాదరించుట నచ్చేది కాదు. ఆ సమయంలో తాగునీటి సాధన యైన పంపా సరోవరంలో క్రిమికీటకాలు చేరాయి. ఋషులు, మునులు, ఎంత ప్రయత్నించినా ప్రయోజనం లేకుండా పోయింది. శ్రీరాముని చరణామృతం కూడా వేసి విఫలమయ్యారు. అప్పుడు శ్రీరాముడు వారితో శ్రద్ధతో శబరి యొక్క చరణామృతం తయారుచేసి పంపా సరోవరంలో వేయమని చెప్పాడు. అలా చేయటంతో సరోవరం శుభ్రపడింది. ఈఘటనలో సత్యం ఏమైనప్పటికీ, చరణామృతం సేవించటం వలన మనసులోని వైరము, ఈర్ష్యా, దంబము సకీర్ణత మొదలగు కీటకాలు నశిస్తాయి. మనసు నిర్మల మౌతుంది. నిర్మలమైన మనసుల్లో దైవిక గుణాలు సహజంగానే కలుగుతాయి.

గురువులు, ప్రవక్తలు, మునులు అంతా ధర్మగ్రంథాల్లో గురుచరణాలలో సమర్పిత జీవితం గడపాలని ప్రేరేపించారు. షహన్‌షా బాబా అవతార్ సింగ్‌జీ చరణ ధూళి యొక్క మహిమను వర్ణిస్తూ,

**చరణ్‌ధూళికో మస్తక్ ధారో**
**యదీ కోయ్ సంత్ ఫకీర్ మిలే**
**కహెఅవతార్ అహో భాగ్యహై**
**జిస్ కో యె అక్సీర్ మిలే**

ఎవరైనా బ్రహ్మనిష్ఠులైన మహాత్ములు చరణధూళిలో అటువంటి శక్తి కలిగి ఉంటుంది. జిజ్ఞాసువుల

మనోదశకు, దిశా నిర్దేశం జరిగి, వారి జీవితం కళ్యాణం, మార్గం వైపుకు పయనిస్తుంది. మీరా బాయికి,రవిదాసుని ద్వారా బ్రహ్మజ్ఞానం కలిగినపుడు ఆమె భక్తికి ఒక దిశానిర్దేశం జరిగింది. ఆమె భక్తిలో మునిగి, గురుచరణ మహిమను గానం చేసింది.
**"మోహెలాగీ లగన్ గురు చరణన్‌కి చరణ్ బినా కఛ్ నహీ భావె, జగ్‌మాయా సబ్ స్వప్‌నన్‌కి."**

గురు చరణాలకు మించినది మరి ఏమిలేదు. మిగిలినది అంతా మాయ. శాస్త్రాల్లోనూ, అంతఃకరణ అనే అద్దాన్ని సద్గురువు యొక్క చరణధూళి, చరణామృతంతోనే శుభ్రపరిచే విధానం తెలియచేయబడింది. రామాయణంలోని ఒక శ్లోకం:

**శ్రీ గురు చరణ సరోజ రజ్**
**నిజ మన్ ముకుర్ సుధారీ**

పూర్వకాలంలో ఎవరైనా అతిథులు వచ్చినప్పుడు, వారిని పరమాత్ముని ప్రతిరూపంగా భావించి, ముందు వారి పాదాలు కడిగేవారు. తర్వాత వారిని ఉచితాసనంలో కూర్చుండబెట్టేవారు. ఇదేవిధంగా సుధాముడు శ్రీకృష్ణుని కలవడానికి ద్వారకి వెళ్ళినప్పుడు శ్రీకృష్ణుడు స్వయంగా సుధాముని చరణాలను కడిగి, చరణామృతం తీసుకున్నాడు. సుధాముణ్ని కలిసి శ్రీకృష్ణుడు ప్రేమావేశంతలో కన్నీరు కార్చాడు.

**దేఖ్ దశా దీన్ సుధామాకి కరుణాకర్ కరుణానిధి రోయె పాన్ ప్రాతకొ హాత్ ఛుయోనై, నయన్ కె జల్ సో పగ్ ధోయె**

ఈ విధంగా గురుభక్తుడు శ్రద్ధా, ప్రేమతో ఒక కన్నీటి చుక్కను గురుచరణాలపై కార్చినపుడు కరుణా, దయాసాగరుడు అయిన సద్గురువు వెంటనే అతని అన్ని దుఖాలను మటుమాయం చేసి, వారిజీవితాలను ఆనందభరితం చేస్తాడు. ఒక మహాకవి ఇలా చెప్పాడు.

**తేరీ ఆఖ్ దీ సిప్ దా ఇక్‌మోతీ**
**జె గురుచరణాం తెడుల్ జాయె**
**ఇస్ దీ రహమత్ దా కుల్ సాగర్**
**తెరే ఇక్ మోతీ నాల్ తుల్ జాయె**

షహన్‌షా బాబా అవతార్‌సింగ్‌జీ చరణామృతాన్ని సర్వరోగనివారిణి అని తెలియచేశారు. చరణామృతం చేసి సేవించితె,మూడు రకాల దుఃఖాలు, దైహిక దైవిక, భౌతిక నశిస్తాయి అని అంటారు. ఒకసారి కొందరు మహాత్ములు, ఒక రోగగ్రస్తుణ్ణి పరామర్శించటానికి ఆసుపత్రికి వెళ్తూ షహన్‌షాజీ యొక్క అనుమతి తీసుకోవటానికి వచ్చారు. అప్పుడు బాబాజీ "అక్కడికి వెళ్ళి వాళ్ళకి ధైర్యం చెప్పండి" అన్నారు. చరణామృతం తీసుకోవటంతో నయంకాని రోగాలు కూడా నయం అవుతాయి. ఒకసారి ఒక నవజాత శిశువు జన్మించాక, అతని కళ్ళు కనిపించటం లేదని తెలిసింది. డాక్టర్లు ఈ కళ్ళు బాగుకావు అని చెప్పారు. మహాత్ములు ఆ పిల్లవాణ్ణి తీసుకునే బాబాజీ దగ్గరకు వెళ్ళారు. అప్పటి బాబాజీ "పిల్లవాని కళ్ళలో చరణామృతం వేయండి అంతా సవ్యంగా జరుగు తుంది." అని అన్నారు. కొన్ని రోజులకు ఆ పిల్లవానికి కంటి చూపు లభించింది. ఆ పిల్లవాడు ఆరోగ్యంగా తయారయ్యాడు. ఆ పిల్లవాణ్ణి చూసి వైద్యులు కూడా ఆశ్చర్యపోయారు. ఇటువంటి అనేక సంఘటనలు, మహాత్ముల జీవితాలలో జరిగాయి. అవి చరణామృతంతో నయమయ్యాయి.

నాకంటితో చూసిన విషయం, జగత్ మాతాజీ స్వయంగా షహన్‌షా బాబాజీగారి చరణామృతం ఎన్నో సందర్భాలలో తీసి విచ్చేసిన ప్రతిభక్తుని సమస్యకు చరణామృతం సేవించమని తెలిపేవారు. "శ్రద్ధతో చరణామృతం సేవించి, ధ్యానంతో స్మరణ చేయండి. పరమాత్ముడు మేలు చేస్తాడు అని పలికేవారు అటువంటి ఆశీర్వాదం పొంది అందరూ సంతృప్తిగా వెళ్ళేవారు. మనం కూడా చరణామృతం యొక్క విలువనుగుర్తించి పద్ధతితో చరణామృతం తయారు చేసి, ప్రతినిత్యం సేవించటంతో, జీవితం సహజంగానే భక్తి మార్గంలో నడుస్తుంది.

*అనువాదం : కె. సుశీలరాణి, హైదరాబాద్.*

బాలవేదిక

# అందరికంటె గొప్ప ధనవంతుడెవ్వరు?

(హంస్తీ దునియా, జూన్ 2011 నుంచి) - రాధేలాల్, 'నవచక్ర'



ఒకసారి ఒక సత్రములో చాలా మంది జనులు నివసించేవారు. వేసవికాలము రాత్రి వేళ వారు అక్కడే వుండాల్సి వచ్చేది. వారిలో ఎక్కువమంది గణ మాన్యులైన ధవనంతులే.

వారందరూ రాత్రి భోజనానంతరము ధర్మసత్రపు విశాల ప్రాంగణంలో పరుండబోయే ముందు ఒక స్థలమందు కూర్చుని పరస్పర సంభాషణం చేయుచుండిరి. ఎన్నో విషయాలు వారి మాటల్లో చర్చించబడినాయి. ఇట్టి తరుణంలో ఒక వ్యక్తి ఒక ప్రశ్న వేసాడు. అది నేడు ప్రపంచంలో అత్యధిక ధనవంతుడెవరు?

వారి వారి పరిజ్ఞానాన్ని బట్టి ఎవరివో కొందరు ధనవంతుల పేర్లు చెప్పారు. ఒక సాధువు గూడా ఆ జనుల మధ్య మౌనంగా కూర్చొని అందరి సంభాషణ వింటున్నాడు. ఒకరు అతణ్ణి కూడా ఇలా ప్రశ్నించారు. 'సాధువుగారూ మీ అభిప్రాయాన్ని బట్టి ఈ ప్రపంచంలో అత్యధిక ధనవంతుడెవరు?

సాధువు కొంత సేపు మౌనం వహించాడు. ఆ తరువాత సౌమ్యంగా ఇలా చెప్పాడు – మీరు ఇప్పుడు తెలియచేసిన వారెవరు కాదు. అత్యంత ధనికుడనే విషయం వేరు. వారు శ్రీమంతులే కాదు ధనికులని చెప్పటం అంత సులభం కాదు. నిజమైన ధనవంతులను గుర్తించడము కూడా కష్టతరమే.

సాధువు చెప్పిన విషయము వారెవరికి అర్థం కాలేదు. ఇంకొక వ్యక్తి సాధువుని ఇలా అన్నాడు – మనము ఎవరిని ధనవంతులనాలి మీరే చెప్పండి?

నాకుతోచినట్లు ఎవరికైతే ఇంకా పొందాలనెడి కోర్కె వుండదో అతడే ధనవంతుడు. లక్షాధికారి – కోటీశ్వరుడు, అరబ్‌పతి మొదలగు వారు ధనవంతులు కాదు. వారిలో ఇంకా సంపదని పెంపు చేసుకోవాలని కోర్కె వుంటుంది. ఎవరైతే ఉన్నంతలో తృప్తి పడతారో అదే అతని సంపద. అతడే నిజమైన ధనవంతుడు.

ఉదార హృదయం కలవాడే గొప్పవాడుగా మన్నన పొందుతాడు. ధనంతో గొప్పవాడు కాడు. మనసులోని భ్రమలను తొలగించిన వాడు. సత్రంలో కూర్చున్నవారంతా సాధువు ధనవంతుణ్ణి గురించి తెలియచేసిన భావాలను విని ఏకీభవించి వారి అభిప్రాయాలను మార్చుకున్నారు. సంతోషం కలిగి వున్నవాడే గొప్ప ధనవంతుడని తెలుసుకున్నారు. తృప్తి లేని వ్యక్తి ఎప్పటికిని ధనవంతుడు కాజాలడు.

– జి.కె.

# చరిత్ర - నిర్మాణము

## అవరోధాలు వాటి పరిష్కారము

*- యుగపురుష్ బాబా అవతార్‌సింగ్‌జీ*



***దీనికి గురువు ఏమి చేయగలడు!***

సాధు సజ్జనులారా! జ్ఞానం పొందిన తరువాత కూడా మహాపురుషులు వారి పిర్యాదులనుచేయటానికి భయపడకుండా గురువు వద్దకు వెళ్ళటం నేను చూస్తున్నాను. సంతు – మహాపురుషులతో వంచన, మోసగించుట మొదలగు దుష్కృత్యాలు చేస్తుంటారు. మహాపురుషులారా నేను నా విషయం చెపుతాను. ఇటువంటి అలవాట్లు నాకు జ్ఞానం పొందక ముందు కూడా లేదు. జ్ఞానం పొందిన తరువాత నా జీవితమే మారిపోయింది. సంతు జనులారా! మీకు జ్ఞానరూప నేత్రములు ఇయ్యబడినవి. మీరు వీటిని మూసుకుని వుంటే గురువు యొక్క దోషం ఏమున్నది?

మీకు హెచ్చరిక చేయబడింది. కాని ఇప్పుడు మాయలో చిక్కుకొని అటువంటి పనులు చేయవద్దు. దానివలన మీ యొక్క ఇహలోకం – పరలోకం చెడిపోతాయి. సమయపు పిలుపు ఏమనగా ఇటువంటి చెడ్డపనులు చేస్తే, లోకములోనే కాదు పరలోకంలో కూడా మిమ్ములను ఎవరు రక్షించెదరు. ఎవరైనా నావద్దకు పిర్యాదు తీసుకుని వస్తే వదిలేసెయి, సరి అవుతుందని అంటాను. కాని లోకులు ఊరుకోరు. పరలోకంలో యమదూతలు వదిలిపెట్టరు. జన్మమరణ చక్రంలోకి బలవంతంగా విసరివేస్తారు. అందుచేత మీరు మిమ్ముల నాశనం చేసుకోకండి. నేను అనేకసార్లు వారించినను నరకంలోకి వెళ్ళే పనులు చేయాలంటే చేసుకోండి. మీ ఇష్టం దీనికి గురువు ఏమి చేయగలడు?

### *సద్గురువుతో కపటం - ఆత్మవిఘాతము*

సాధు సజ్జనులారా! గురువాణిలో కూడా ఈ విషయం సాక్ష్యమిస్తుంది. గురుని ద్వారా నామము (నిరంకారము) ప్రభువుని తెలుసుకుంటే జన్మసఫలం అవుతుంది. మరియు ముక్తి లభిస్తుంది. ఎవరైతే రామునితో మరియు రాముని భక్తులతో కపటవర్తనము వంచన మొదలగు దుశ్చర్యలు గావిస్తే వారికి ముక్తి ఎలా లభిస్తుంది? సద్గురువుతో వంచన చేసి ఎటువెళతారు? ఏ గురుశిష్యుడికైనా సద్బోధ చేసి ఉన్నతుడిని చేస్తాను. సాధుసభలో అతనికి జయకారం లభిస్తుంది. అటువంటి చండాలుడు నన్నే వంచించడం చూసి నాకు చాలా దుఃఖం కలుగుతుంది. ఏవిధంగానైతే ఒక తండ్రి వేలరూపాయలు ఖర్చుపెట్టి తన పుత్రుణ్ణి చదివిస్తాడు. అతనికి వివాహంచేస్తాడు. ఉన్నతమైన పదవి పొందుతాడు. అయినప్పటికీ తండ్రినే వంచిస్తే అతడు సుపుత్రుడు కాదు. కుపుత్రుడౌతాడు. సాధు సజ్జనులారా, లోకులు కూడా అతడ్ని చీదరించు కుంటారు. సద్గురువుతో అలా ప్రవర్తించిన వానిని దురాత్ముడు, దుర్మార్గుడు, గురువంచకుడు మొదలగు పేర్లతో పిలువబడుతాడు. కారణం ఎవరి సహచర్యం వల్ల ముక్తి లభించిందో అతనినే నమ్మించి మోసం చేసిన వాడౌతాడు.



## దుర్మార్గుల స్నేహం వదలాలి

గురుభక్తులారా! మహాపురుషులారా! మీరు గురువంటే భయములేని వానితో పొరపాటున గూడా స్నేహం చేయవద్దు. అట్టి స్నేహం దుష్పరిణామాలకు దారి తీస్తుంది. మరియు అతడు గురువిరోధివలె చండాలంగా పనులు చేస్తాడు. మాయకు అతీతమైన జ్ఞానం ఇయ్యబడుతుంది. అయినప్పటికీ కనిపించే వస్తువుల మోహంలో పడి చరించుతాడు. సముద్రపు నీళ్ళలో మునిగే వ్యక్తిని కాపాడి నావలో కూర్చోబెడితే కొంచెం సేపయిన తరువాత మరల అతడు సముద్రంలోకి దూకితే నిశ్చయంగా మునిగిపోతాడు. మొదట అతణ్ణి రక్షించే ప్రయత్నం జరిగింది. కావాలని మృత్యు ముఖంలోకి పోతే ఎవరేమి చేయగలరు. అతని ఇష్టం. ఇటువంటి వ్యక్తులు జ్ఞానం పొందిన తరువాత మనో చాంచల్య వ్యక్తుల వలె జీవనం గడుపుతారు. పొర పాటున కూడా అట్టివారి సాంగత్యం చేయకూడదు. అనుకోకుండా అలా వారితో కూర్చుంటే, ఆ సమయంలోనే ఒక చెవితో విన్నది రెండవ చెవితో వదిలివేయాలి. సద్గురువు మరియు సాధు సజ్జనుల ప్రశంస చేసేవారి సాంగత్యం చేయాలి.

## కలియుగపు ఉజ్జ్వలం వైపు

సాధు సజ్జనులారా! ఒకవైపు కలియుగాన్ని భయంకరమైనదిగా చెడుగా చెప్పుకుంటున్నారు. రెండవ వైపు ఉత్తమమైనదిగా, చెప్పబడినది. ఉత్తమమని ఇందువలననే చెప్పబడినది. **ఒక్కసారి నిన్ను ఎరిగినవారు జన్మ-మరణం నుంచి తొలగిపోతారు.**

పూర్ణ సద్గురువు నుంచి బ్రహ్మజ్ఞానం పొందితే ఒక క్షణంలో జన్మ-మరణం చక్రం సమాప్తమౌతుంది. గతించిన ఏ యుగంలో కూడా ఈ విధమైన విడుదల లభించలేదు. కలియుగ జీవులకు వేల సంవత్సరాలు సమాధిలో ఉండవలసిన పనిలేదు. అందుచేత కలియుగాన్ని ఉత్తమము అన్నారు. జ్ఞానం పొందిన జీవులు శుద్ధంగా ఉంటేనే అప్పుడు నిజమందురు.

సద్గురువు మరియు సజ్జన పురుషుల ఎడల ప్రేరణ ఇచ్చే సత్పురుషుల సాంగత్యం చేయాలి. సాధువులారా పాపమనేది వేరే ఎక్కడ లేదు. సంతులను నిందించడం వంచన చేయడం మోసగించడం మరియు గురు వచనాలను నమ్మకపోవడం ఇదే పాపము. అందుచేత ఎవరిచేత మోసగింపబడవద్దు, ఎవరిని మోసగించవద్దు. చాలాసార్లు చాలామంది నావద్దకు వచ్చి ఫలానా వ్యక్తికి సాంగత్యంలో చాలా విలువనిస్తారు. కాని నన్ను ఎవరూ అడగరు అని చెపుతారు. సాధు సజ్జనులారా! మీరు కూడా మీ కర్మలను ఆతనివలె చేయండి. మంచివాడు అని అనిపించుకునే కోర్కె లేకుండా ఉంటే సాంగత్యంలో మీకు కూడా గౌరవం వుంటుందని చెపుతాను.
(అవతార్ ఉపదేశం నుంచి)

– జి.కె.

# ఆత్మ స్మృతి

– వి. లక్ష్మీపతిరాజు, తాడేపల్లిగూడెం

ఆత్మస్మృతి అనగా మనుజుడు సహజ సిద్ధంగా, స్వాభావికంగా తాను ఆత్మస్వరూపుడనని జ్ఞప్తి లేక ఎరుకలో ఉండుట. ప్రతి మనుజుడు నిత్య, శుద్ధ, బుద్ధ, ముక్త, ఆనంద ఘనస్వరూపుడు అని వేదాంతముప్రబోధిస్తుంది. సద్గురు దేవులు శ్రీహరదేవ్‌సింగ్‌జీ మహారాజ్ వారు మనకు పరమాత్మ తత్వమును పరిచయం చేసి ఆత్మ స్మృతి కలిగించినారు. అనగా నీవు వాస్తవంగా ఆత్మ స్వరూపుడవు అని తెలియచేసారు. అటువంటి ఆత్మ స్మృతిలో నిరంతరం ఉండుటకు సాధన సంపత్తి అనగా సేవా, స్మరణ, సాంగత్యము మరియు పంచ ప్రమాణములు ప్రసాదించారు. బహు జన్మార్జిత ఘనీభవించిన దేహవాసనని పలుచన చేయుటకు అనగా ఆత్మభావన కలుగుటకు ధృఢమైన సంకల్పము మరియు పురుష ప్రయత్నము దోహదపడుతుంది. అహం బ్రహ్మాస్మి భావననుండి సర్వం ఖల్విదం బ్రహ్మ అనే విశాలభావన లోకి వెళ్ళాలి. ఇటువంటి సాధన వల్ల అహంకార రాహిత్యమును పొంది ముక్తిని సిద్ధింపచేసుకోవాలి.

మనకు దుఃఖము కలుగుటకు కారణం మనస్సును కించపరచునట్టి లేక శరీరమును కష్టపెట్టునట్టి విషయము అని అందరి యొక్క భావన. అది వాస్తవమే అయినను వేదాంతం దుఃఖమునకు ప్రధానమైన కారణము అవిద్య, అజ్ఞానము, అహంకారము, లేక నేను దేహమును అను భావన కావున ముక్తి అనగా బంధరాహిత్యము. దాన్ని పొందాలంటే అహంకారం సంపూర్ణంగా తొలగించు కోవాలి. దీనికి ఒకటే మార్గము. అది నిరంతరము బ్రహ్మ భావనలో ఉండుట. నీవు ఎవరవు? అని ప్రశ్నించినపుడు నేను ఫలానా సుబ్బారావు అని చెబుతున్నావు కదా. అది ఎంత స్వాభావికంగా, సహజంగా చెబుతుంటావో అదే విధంగా నీవు ఎవరవు అని అడిగినపుడు అహంబ్రహ్మాస్మి లేక నేను ఆత్మ స్వరూపుడను అని చెప్పగలిగే దృఢమైన భావనలో ఉండాలి. ఆవిధంగా నిరంతరం బ్రహ్మ భావనలో ఉండుటకు బాబాజీగారు మనకు మంత్రము ప్రస్తావించారు. మంత్రము అనగా మననాత్ త్రాయతే ఇతి మంత్ర:– మననము చేయుట వలన జనన, మరణ చక్రము నుండి దాటించి వేయునది.

మంత్రము అనునది ఒక ఆలోచన, ఒక తెలివి, ఒక ఆలంబన. దీన్ని నిరంతరం జపించుట వలన మనం ఆత్మస్మృతిలో ఉండుటకు దోహద పడుతుంది. యద్భావం తద్భవతి అనునది శృతి మహావాక్యము. అనగా ఎటువంటి భావనలో నిరంతరము రమిస్తూ ఉంటారో దాని రూపం గుణం పొందుతావు.

బ్రహ్మవిద్ బ్రహ్మైవ భవతి అనునది ముండకోప నిషత్తు మహావాక్యము. అనగా బ్రహ్మమును తెలుసుకొనిన వారు బ్రహ్మమే కాగలరు. భ్రమరకీటక న్యాయము అను సిద్ధాంతము ననుసరించి కీటకము నిరంతరం భ్రమరము యొక్క భీతి (భయము) వలన దాన్ని సంభావించుట వలన భ్రమరము యొక్క రూపము, గుణము పొందుచున్నది.

కావున ఆత్మస్మృతి లేక బ్రహ్మభావన దృఢంగా ఉండుటకు మన ఆలోచనలు, భావనలు, కర్మలు ఆత్మ పరంగానే ఉండాలి. వివేకానంద స్వామి బోధించినట్లు ఆత్మనే సంభావించు. ఆత్మ గురించే బోధించు. ఆత్మ గురించే శ్రవణము చెయ్యి. ఈవిధంగా నిరంతరం ఆత్మభావన (ఆత్మస్మృతి)లో ఉండటానికి సాధకుడు ప్రయత్నించాలి. దీనికి బాబాజీగారు ప్రాదించిన మంత్రము ఎంతో దోహపడుతుంది.

మరియు బ్రహ్మభావనలో సుదృఢంగా ఉండుటకు దోహదపడే ఈ క్రింది శ్లోకములు మననము చేస్తుండాలి.

**శ్లో॥ నజాయతే మ్రియతే నా కదాచి**
**న్నాయం భూత్వా భవితా వాన భూయః**
**అజో నిత్య శ్శాశ్వతో యం పురాణో**
**నహన్యతే హన్యమానే శరీరే**

**(భగవద్గీత 2-20)**

భావం :- ఈ ఆత్మ ఎప్పుడును పుట్టుట లేదు. చచ్చుట లేదు. ఇదివరకు లేకుండి మరల క్రొత్తగా కలుగునది కాదు. (ఉండిమరల లేకుండునది కాదు) ఇది జనన మరణము లేనిది. శాశ్వతమైనది. పురాతనమైనది. శరీరం చంపబడినను ఆత్మ చంప బడుట లేదు.

**శ్లో॥ నాహం బహ్మేతి సంకల్పాత్సుదృఢా ద్బధ్యతే మనః**
**సర్వం బ్రహ్మేతి సంకల్పాత్సుదృఢాన్ముచ్యతే మనః (శృతి)**

భావము :- నేను బ్రహ్మమును కాను. అను దృఢ సంకల్పముచే మనస్సు బంధమును పొందుచున్నది. అంతయు బ్రహ్మయే అను దృఢ సంకల్పంచే మనస్సు మోక్షమును పొందుచున్నది.

**శ్లో॥ అహం నిర్వి కల్పో నిరాకార రూపో**
**విభుత్వాచ్చ సర్వత్ర సర్వేంద్రియాణామ్**
**నచా సంగతం నైవ ముక్తిర్నమేయః**
**చిదానంద రూపః శివోహం శివోహం**

**(నిర్వాణషట్కము - 6)**

ఏ భేధములు వికల్పములు నాకు లేవు. ఏ ఆకార రూపములు నాకు లేవు. నేను, నా ఇంద్రియములు సర్వత్రా వ్యాపించియుండుట వలన నాకు సంబంధించని దంటూ ఏ వస్తువూ, ఏ విషయమూ లేదు. నేను తెలుసుకొనవలసినదియును లేదు, నేను పొందవలసిన ముక్తియును లేదు, నేను కేవలం జ్ఞానానందమయిన ఆత్మను. మంగళ స్వరూపుడైన శివుడను.

పైన ఉదహరించిన సాధనసంపత్తిని నిరంతరం అనుష్టానము చేయుట వలన మనమంతా ఆత్మస్మృతిలో సుదృఢంగా ఉండుటకు దోహద పడుతుంది. ఇదే అహంకార రాహిత్యము లేక మోక్షము అని వేదాంతము ప్రబోధిస్తున్నది. ఈ స్థితిలో బ్రహ్మభావన, సర్వాత్మదర్శనం కలుగుతుంది. ఇదే మన అందరి యొక్క పరమావధి లభ్యము. ఇదే మనం సద్గురుదేవులకు ఇచ్చే గురుదక్షిణ.

**నరుని సేవా - నారాయణ పూజ**
**ధర్మం కలుపుతుంది విడదీయదు**

**- నిరంకారీ బాబా**

# దేహసిద్ధి

– సి. వి.ఎస్.ఎన్. వర్మ, బోని

స్త్రీపురుష శుక్ల శోణితముల సంయోగం ద్వారా తయారైన పిండము ప్రతిరోజు వృద్ధి చెందుతూ శిశువు శరీరంగా తయారగును. అది పంచభూతాత్మక తత్వాలతో ఏర్పడును. 1. భూమి (భూతత్వము) నుండి శిశువునకు చర్మము, మాంసము, మజ్జి (దుమ్ము) తయారగును. 2. జలము ( జలతత్వము) ఇది రక్తము, నీరు, లాలాజలం తయారగును. 3. అగ్ని జీర్ణాశయంలో జఠరాగ్ని ప్రవేశించి రక్తం కూడా అగ్ని తత్వము పొంది వేడిచెందును. 4. వాయుతత్వము ఇది శరీరంలో ప్రవేశించి ప్రాణవాయువు ప్రాణశక్తిగా మారి అపాన వాయువు కూడా బయటకు ప్రవేశించును. 5. ఆకాశము సూక్ష్మ నిరాకార ఆకాశ తత్వము శిశువు దేహములో వుంటుంది. దీనివలన స్థూల శరీరముగా మారి మానవశరీరంలో కూడా ఆకాశతత్వము కలిగి ఉంటుంది.

ధర్మ కార్యాచరణ నిమిత్తమే ఈ శరీరాన్ని ఉపయోగించు కోవాలి. దేహం ఉన్నప్పుడే సద్బుద్ధి కలిగి సత్‌కార్యాలు చేయాలి. పరమాత్మతో అనుబంధం కోసం ఆరాట పడాలి. ఆకలివేసినపుడు దాహం వేసినపుడు మనం ఎంత ఆరాటం, ఆర్తీ పొందుతామో అంతకంటె అధికంగా పరమాత్మ అనుగ్రహం కోసం తపించాలి. అలా తపించాలంటే మనకు పరమాత్మ ఘతన గురించి తెలియాలి. విష్ణుసహస్రనామం, శివసహస్రనామం, లలితా సహస్రనాం వంటివన్నీ పరదైవం ఘనత గురించి వివరిస్తాయి. మన అసలు చిరునామా ఈ భూమిమీద కాదు పరమే.

దేహం ఒక అద్దె ఇల్లువంటిది. కర్మల కిరాయి పూర్తయ్యేవరకు దేహంలో నివసించి, అటుపైన ఖాళీ చేసి వెళ్ళిపోతాము. కొత్త చొక్కాను ఎంతో మోజుగా ధరిస్తాము. పాతబడిన తరువాత వదిలివేస్తాము. శరీరం శిథిలమవుతున్న దానిపట్ల మనం మమకారం మాత్రం వదలలేము. దంతాలు రాలిపోతున్నాయి. కేశాలు తెల్లబడి పోతున్నాయి, నరాలు, కీళ్లు పటుత్వం సడలిపోతున్నా, అనారోగ్యం పీడిస్తున్నా మనం శరీరాన్ని ప్రేమించకుండా ఉండలేం. మన శరీర భ్రమల్లోంచి అంత త్వరగా, తేలికగా భయపడలేకపోవుట వలన, మన కళ్ళముందు ఎందరో దేహ విసర్జన చేసి, అనంతంలోకి నిష్క్రమిస్తున్న మనకు జ్ఞానోదయం కాదు.

మనకు దేహం ఎందుకు లభించింది. ఈ మానవ శరీరం దేనికి ప్రాముఖ్యము ముఖ్యంగా తెలుసుకోవాలి. అలాంటి జ్ఞానం లభించాలంటే ఆధ్యాత్మికతను ఆశ్రయించవలసిందే. ఆత్మ ప్రాధాన్యం గురించి చెప్పేదే ఆధ్యాత్మికము ఆత్మదేహము కాదు, దేహము ఆత్మ కాలేదు. ఇదే శాశ్వత సత్యము. విద్యుచ్ఛక్తితో దీపాలు వెలిగినట్లే దేహములో ఆత్మ ఉన్నంతకాలమే చైతన్యం ఉంటుంది.

శవము వైపు పరిశీలనగా చూస్తే మనకు ఎన్నో మౌన సందేహాలు కలుగుతాయి. ఆశీతల శరీరానికి ఉన్న గత సంబంధాలు గుర్తు చేసుకుంటూ కన్నీళ్ళు పెట్టుకుంటాం. మనసులోని బాధ తీరేవరకు విలపిస్తాం. రోజులు గడిచిన కొలది అంతా మరిచిపోతాం. మనుషుల్ని దేహ స్వరూపులుగా కాక ఆత్మస్వరూపులుగా చూడగల్గితే మనకు మరణ విచారం ఉండదు.

84 లక్షల జీవుల్లో మానవజన్మ అత్యుత్తమమైనది అలాంటి జన్మకు మాయారూపాల సంబంధాలలో చిక్కి నలుగుతూ ఉంటుంది. ఒకజీవి ముక్తి పొందాలంటే ఈ శరీరం ముఖ్యం. కాని మనం ఎప్పుడూ మాయవైపుకు మాత్రమే ప్రయాణిస్తాం. శరీరం శిథిలావస్తకు వచ్చినా భగవంతుని గురించి తెలుసు కోవాలనే తపనే ఉండదు. ఏదో ఒక విగ్రహానికి నమస్కారమో, లేదా ఏదో కోవెలకు వెళ్ళి అర్చనయో చేయుట. కాని యదార్థ స్వరూపాన్ని తెలుసుకుందాం. సత్పురుషులను ఆశ్రయిద్దాం. సాంగత్యములో

కూర్చుందాం అనే తలంపు పుడితే వాడి జన్మ ధన్యమే.

మానవజన్మకు ఆత్మ సాక్షాత్కారము లభించకపోతే వాడి జన్మము వట్టిదే. ఆధ్యాత్మిక గ్రంథములను చదివి సత్పురుషుల ద్వారా సద్గురువును వెదకి వారికి సేవ చేసినచో తప్పక అనుగ్రహిస్తారు. అలాంటి సద్గురువు శ్రీ హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్ గారి వద్దకు చేరితే జీవితం ధన్యం అవుతుంది. వారు దేశవిదేశాల్లో చాలామంది శిష్యులు వారికి దాసులై అనేకసేవలు చేసి వారి ద్వారా బ్రహ్మసాక్షాత్కారం పొంది ధన్యజీవులైరి. మనము కూడా వారి సేవలో పాల్గొని, వారి ప్రవచనం వింటే ముక్తులవుతాం. దేహం మీద అవ్యాజ ప్రేమలు, భ్రమలు ఉండవు. దేహ ప్రయోజనం గుర్తించుకుంటూ, ఆత్మగ జీవిస్తూ సత్పురుషుల సాంగత్యం, సేవ, స్మరణ చేస్తు గురువాక్యాలను తూ.చా. తప్పకుండా ఆచరిస్తూ మన అంతర్ముఖం గురువైపే ఉండాలి. అలాంటివారి జన్మ ధన్యమవుతుంది.

# ABC of Life

**కె. సుశీల, భీమవరం**

| | |
|---|---|
| *A - (Avoid)* | నిరాశావాదాన్ని దూరంగా ఉంచు. |
| *B - (Believe)* | నిన్ను నీవు నమ్ము |
| *C - (Consider)* | ప్రతి విషయాన్ని అన్ని కోణాల లోను చూడు. |
| *D - (Don't)* | అవకాశాలను వదిలిపెట్టకు. |
| *E - (Enjoy)* | నేటిని ఆస్వాదించు. నిన్న గురించి బాధపడకు. |
| *F - (Family)* | స్నేహితులు, కుటుంబం దాగి ఉండే సంపద. వాటికి విలువివ్వు. |
| *G - (Give)* | అహంకారాన్ని గురువుకు ఇవ్వు. |
| *H - (Hang)* | నీ కలలను సాకారం చేసుకొనుటకు ప్రయత్నించు |
| *I - (Ignore)* | నిన్ను నిరాశపరిచిన వారిని (వాటిని) విడిచిపెట్టు |
| *J - (Join)* | సజ్జన సాంగత్యంలో చేరిపో |
| *K - (Keep)* | ఎంత కష్టమైనదైనా ప్రయత్నిస్తూనే ఉండు. |
| *L- (Love)* | జీవితంలో ప్రేమ అన్నిటికన్నా ముఖ్యం. |
| *M - (Make)* | లక్ష్యాలను సృష్టించుకుని వాటి కోసం ప్రయత్నించు |
| *N - (Never)* | ఎప్పుడు అబద్ధాలు ఆడకు, మోసం, దగా చేయకు. |
| *O - (Open)* | కళ్ళు తెరుచుకుని వస్తువుల (మనుష్యుల) నిజస్వభావాన్ని గుర్తించు. |
| *P - (Practice)* | సాధన మనిషిని పరిపూర్ణం చేస్తుంది. |
| *Q - (Quitless)* | చేజార్చుకునే వారు గెలవలేరు, గెలిచేవారు చేజార్చుకోరు. |
| *R - (Read)* | నీకు అవసరమన దాన్ని చదవడం నేర్చుకోవడం ద్వారా సాధించగలవు. |
| *S - (Stop)* | ఇతరులను నిందించడం ఆపు. |
| *T - (Take)* | నీ అధీనంలోకి అన్నింటిని (పరిస్థితులను) తెచ్చుకో. |
| *U - (Understand)* | ఇతరులకన్నా ముందు నిన్ను నువ్వు అర్థం చేసుకో. |
| *V - (Visualize)* | కలలను కళ్ళముందుంచుకో |
| *W - (Want)* | నీ అవసరాలను కోరుకో నీవు గమ్యాన్ని చేరాలని |
| *X - (Xcelerate)* | నీ శక్తులను పెంచుకో |
| *Y - (You)* | నీకు నీవే సాటి. నీ స్థానాన్ని మరెవ్వరూ పూడ్చలేరు. |
| *Z - (Zero)* | నీ గమ్యానికి అడ్డంగా ఉన్న అడ్డంకులను తొలగించుకో. |

# రక్షా బంధన్ పర్వదినం

*- డి. బాలసరస్వతి, కె.పి. హెచ్.బి. కాలనీ*

రక్షాబంధన పర్వదినం ఒక సాంస్కృతిక, ఆధ్యాత్మిక ఉత్సవం. దీని విశ్లేషణలో ఆధ్యాత్మిక రహస్యం చాలా ఉంది. విశ్వ ఏకత, శాంతి, ప్రేమలను చాటుతుంది. భారతదేశాన్ని శతృరాజులు దాడిచేసి, ధననష్టం, ప్రాణనష్టం జరుపుతున్నప్పుడు ఆత్మరక్షణ కోసం సోదరీసోదరుల మధ్య జరుపుకునే ఉత్సవంగా ఇది ఒక పర్వదిన రూపాన్ని ధరించింది. రక్షాబంధనం అనే రెండు పదాల అర్థాన్ని చూస్తే "రక్షణ" అంటే దేశరక్షణ, ధర్మరక్షణ, ప్రాణరక్షణ, ధనరణ, శీలరక్షణలు దీనిలో వస్తాయి. ''బంధన'' అంటే దుర్గుణాలను, దురలవాట్లను వదిలివేస్తామనే ప్రతిజ్ఞకు బందీఅయి వుండటం అని అర్థము. వాస్తవిక రహస్యము, వర్తమాన కలికాలము అంతా కామ,క్రోధ, లోభ, మోహ అహంకారాల యొక్క ప్రచండ తీక్షణ ప్రభావమునకు ఈసమస్త భూమండలం బీటలువారి మనుష్యులలో వుండే ప్రేమ, ఐక్యత, నైతికత్వం, సంస్కృతి, సాంప్ర దాయాలనే చెట్లు నీరు లేక శుష్కించి, ఎండి మోడువారిపోతున్నాయి. మనుష్యులలో నిరాశ, నిస్పృహలనే అమావాస్య చీకట్లు చోటుచేసు కున్నప్పుడు ప్రజలంతా పరమాత్మను స్మరిస్తూ వేడుకుంటారు. పరమాత్మను తెలుసుకోవాలంటే సద్గురు హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్ జ్ఞానం పొంది నేను "ఆత్మ", పరమాత్మ నిరాకారుడనీ తెలుసుకొని, తుహి నిరంకార్ తూహీ నిరంకార్ స్మరిస్తూ ఉంటే మనకు ఏ సమయానికి ఏమి కావాలో అవి ఈ పరమాత్మ అడగకుండానే ఇస్తాడు. ప్రతీ సెకను శ్వాసశ్వాసలో స్మరిస్తుంటే మనుష్యులలో నిరాశ, నిస్పృహలు, అమావాస్య చీకట్లు తొలగిపోతాయి. జ్ఞానం పొందిన వారంతా ముక్తిని చేరుకుంటారు.

సద్గురు జ్ఞానం పొందిన జ్ఞానుల్లో దానవత్వం తొలగి, మానవత్వం నిండి, దైవతుల్య గుణాలైన ప్రేమ, ఆనందం సుఖ, శాంతులనే చిరుజల్లులు వర్షిస్తాయి. తృప్తి నిండు పౌర్ణమి ప్రతీ జీవితంలోనూ ఉదయిస్తుంది. సద్గురు జ్ఞానంలో ఐదవ ప్రమాణంలో ఆజ్ఞ కానిదే జ్ఞానం గురించి ఎవరికీ చెప్పరాదు అనే రహస్యం "ఆధ్యాత్మిక రహస్యం". రాఖీకి వున్న ఆధారాలు రెండు. ఒకటి ''ఆత్మను'' రెడవది ''పరమాత్మను'వ అనుసంధానం చేస్తాయి. ఆ రెండిటిలోనే ముడి వేస్తామంటే మన రక్షణ భారమంతయూ భగవంతని చేతిలో పెట్టినట్లే. దీన్ని గుర్తుగానే హిందువులలో ఉపనయనం లేక జంధ్యం వేసుకోవడం జరుగుతుంది. అందుకే దీన్ని ''జంధ్యాల పౌర్ణమి'' అని కూడా అంటారు. ఈ ప్రపంచం ఒక "పువ్వు" అయితే అందు లోని "రేకులు" వివిధ మతాలు. మత సమన్వయానికి ప్రేమ, ఐకమత్యం, ఈ రెండింటిని సద్గురువు ఒకటి చేసిన నాడు ఇది నిజమైన "రక్షా బంధనం అవడమే కాక సర్వమత సమన్వయంతో ప్రేమబంధంగా మిగులుతుంది. మనిషి ఎంత సంపాదించినా అజ్ఞానం (అనూయ-ద్వేషాలు) వల్ల మనశ్శాంతిగా వుండలేకపోతున్నాడంటే ఆ జీవితం "అమావాస్య" చీకట్లో చిక్కుకున్నట్లే. అటువంటి జీవితాల్లో జ్ఞానం అనే నిండు "పౌర్ణమి" ఉదయించడమే "శ్రావణ పౌర్ణిమ" అయ్యింది. మనిషి తనను తాను తెలుసుకున్నప్పుడే అందరిలోని దైవాన్ని చూడగలుగుతాడు. అందరిలో పరమాత్మను చూడగల్గినప్పుడు మనలో ఈర్ష్య,ద్వేషాలు ప్రవాహంలో కొట్టుకుని పోతాయి. చేదుపోతే మిగిలేది తియ్యదనమే వాక్ స్వాతంత్ర్యము ప్రతీ ఒక్కరికీ వుంది. మన నోరే మనకు మంచి మిత్రుణ్ని సంపాదించి పెట్టినా, శత్రువుల్ని సృష్టించినా. ఆనోటిని, మనసును అదుపులో ఉంచుకొని తియ్యనైన జ్ఞానాన్ని అందరికీ పంచగలిగితే అందరూ మిత్రులే. "దానికి చిహ్నమే రాఖీ కట్టుకునే టప్పుడు మిఠాయిలు తినడం". ఈ ఆచారంలో మరొక విశేషమేమంటే రక్షాబంధన్ రోజు కట్టిన

"రాఖీ"ని దసరా రోజువరకూ విప్పకూడదని అంటారు. "దసరా" అంటే "దశహరా" మానవులలోని పంచవికారాలే "రావణు"ని పది తలలు. అవి నశిస్తేనే కాని రామరాజ్యం రాదు. అంతవరకూ ఈ బంధాన్ని విప్పకూడదని సూక్ష్మార్థము. భగవంతునితో బంధాన్ని శాసనంగా నిలబెట్టుకుంటామని ధర్మాన్ని రక్షిస్తామనీ, మతసహనం చూపిస్తామనీ, చేస్తున్న ఈ ప్రతిజ్ఞలో ఎంతటి దృఢసంకల్పం, పట్టుదల ఇమిడి వున్నాయో చూశారా!

ఈ రక్షాబంధన అంతరార్థము ముఖ్యంగా అన్ని మతాలవారు ఒక్కటేఅని. అందరికీ పరమాత్మ ఒక్కడే అన్న సత్యం తెలుసుకొని సౌభ్రాతృత్వ భావనతో సమైక్యతకు పవిత్ర బంధం వేయగలిగితే సుఖము, శాంతి మరియు సంపత్తితో అన్ని మతాల వారు ఆనందంగా ఒక్కటిగా జీవించగల్గుతారు. గురు శరణాగతిని పొందిన వారందరూ జ్ఞానానందాన్ని పొంది తరింతురు.

# దుర్లభ విషయాలు

**- కర్నాటి కవిత, సూర్యాపేట**

సద్గురు బాబా హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్ గారి కృపాకటాక్షం వల్ల మనము ఈ మూడు దుర్లభమైన విషయాలు పొందినాము. అవి 1.సమర్థుడైన గురువు లభించడం 2. గురువు సేవ లభించడం 3.గురు ప్రేమకే పాత్రులం కావడం. 4.పరమాత్ముని కృప వల్ల సమర్థుడైన సమయపు సాకార సద్గురువు మనకు లభించాడు. ఎన్నో జన్మల పుణ్య ఫలితంగా మనం ఇంతటి (ఇలాంటి) క్షమాశీలురైన గురువును పొందినాము. ఇంతటి కరుణామయుడు మనకు ప్రపంచంలో ఎక్కడా దొరకదు. ఇంతటి అత్యుత్తమమైన విశిష్టమైన బ్రహ్మజ్ఞానాన్ని మనకు ఇచ్చి ఆయనలో మనల్ని ఐక్యం చేసుకున్నారు. మనలోని గుణాలు చూడకుండా కొండంత ప్రేమతో మనల్ని ఆయనకు ప్రతిరూపంగా తీర్చిదిద్దుతున్నాడు. స్వయంగా ఆయన పీఠాన్ని ఇచ్చి ఇంతటి అద్భుత వాక్యాలను పలికిస్తున్నాడు. అంటే ఇది మాములు విషయం. కాదు ఆయన అపారమైన దయకు ప్రతీక. ఎలాంటి నిబంధనలు రుసుము లేకుండా జీవితానికి జన్మలకు పరాకాష్ట అయిన బ్రహ్మజ్ఞానాన్ని మనకు ప్రసాదించాడు. ఇంకా మనకు బాధ తెలియకుండా మన కర్మలు నశించిపోయేలా మన వడిలో సేవ అనే వరాన్నిప్రస్తావించి మన పూర్వ జన్మ కర్మలు సమాప్తం చేయిస్తున్నాడు. బ్రహ్మజ్ఞానం పొందడం అనేది మన చేతిలో లేదు. మనం ప్రయత్నిస్తే జరిగేది కాదు. కేవలం గురుదేవుల దయ వల్లనే లభిస్తుంది.కేవలం మనం నిమిత్తమాత్రులం. చేసేవి చేయించేవి మొత్తం ఆయనే. ఈ రోజున మనం ఇలాంటి స్థితిలో ఇంతటి అత్యున్నత భావనతో జీవిస్తున్నాము. అంటే ఆయన అపారమైన ప్రేమకు పాత్రులం అయ్యాము. కాబట్టే సత్సంగ్ అనే చల్లని వడిలో కూర్చుంటున్నాము. ఈ అవకాశం అనేది చాలా అమూల్యమైనది. ఇది మునులు కూడా పొందలేని స్థితి. ఇలాంటి అవకాశాన్ని ఇచ్చిన సద్గురు బాబా హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్ గారికి చరణాల్లో శ్వాస శ్వాసలో కృతజ్ఞతలు తెలియచేసుకోవడం కన్నా వేరే ఏమి మనం చేసేది లేదు. మనం చేయగలిగేదేమీ లేదు. ఇంకా ఎంత చెప్పినా తక్కువే అవుతుంది.

# ప్రేరక విభూతి - సంత్ అమర్‌సింగ్‌జీ

*- ఎస్. ఎన్.ఎమ్. పటియాలా*

సత్యంపై అచంచల విశ్వాసం కలిగి, తాము అమర జీవునిగా స్థిరపడి, సోదరుడు అమర్‌సింగ్‌జీ ఈ జ్ఞానగంగను పంజాబ్, హర్యాణా, ఢిల్లీలో ప్రవహింప చేసారు. వారు ఆరోగ్యంగా ఉండి, కృత నిశ్చయానికి ఉపమానంగా ఉండేవారు. వయసు మీరుతున్న వారి మొఖంపై అటువంటి చిహ్నాలు ఏమీ కనిపించేవి కావు. వారు పెషావర్‌లో 1916లో జన్మించారు. ఆ తర్వాతి కాలంలో వారు పటియాలాలోని ధర్మపురాలో నివాసం ఏర్పరచు కొన్నారు. రబ్బర్ ముద్రను వ్యాపారంగా వారు జీవనం గడిపేవారు. వారి ఆలోచనా ధోరణి విప్లవాత్మకంగా ఉండి, వారి పలుకులు పదునుగా ఉండి, వినేవారిపై చాలా ప్రభావం చూపేవి. వారు గురు గ్రంథ సాహెబ్‌ను కంఠస్థం చేసారు.

సాధారణంగా వారు సైకిల్‌పై ప్రయాణించి ప్రచారం చేసేవారు. అప్పుడప్పుడు వేరే మహాపురుషులు సైకిల్‌పై వెనుక కూర్చుని చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ఐకమత్యాన్ని, శాంతిని స్థాపించే ప్రయత్నం చేసేవారు.

ఒకసారి బాబా అవతార్‌సింగ్‌జీ ప్రచారంలో భాగంగా పటియాలా విచ్చేసారు. ఆ సమయంలో, సంత్ నిరంకారీ మండలి భవనం నిర్మితం కాలేదు. సత్సంగ కార్యక్రమం సోదరులు అమర్‌సింగ్ జీ గారి నివాసంలోనే ఏర్పాటు చేశారు. ఈ వార్త చుట్టుప్రక్కల ప్రాంతాలకు పాకింది. ఈ ప్రచారాన్ని విరోధించేవారికి కూడా వార్త అందింది. సాంగత్యం ప్రారంభమవుతూనే వారు రాళ్ళు రువ్వటం మొదలుపెట్టారు. దానికారణంగా వారి ఇల్లు చాలా శిథిలమయ్యింది. అమర్‌సింగ్‌జీగారి అచంచల విశ్వాసం. దృఢ నిశ్చయంతో కించిత్తు కూడా మార్పు రాలేదు వారు రెట్టించిన ఉత్సాహంతో శాంతిప్రచారంలో పాల్గొనేవారు. కాని విరోధులపై ఎటువంటి ప్రతిచర్య తీసుకోలేదు. వారి సహన శీలత్వం, సౌభ్రాతృత్వం, ఆ విరోధుల పైన మంచి ప్రభావం చూపాము. దాని పరిణామంగా వారిలో చాలామంది ఈ శాంతి ప్రచారంతో భాగం పంచుకున్నారు.

1960వ సంవత్సరంలో వారు 'సంత్ నిరంకారీ' మాసపత్రికకు ముఖ్య సంపాదకులుగా నియుక్తులైయారు. ఈ పదవిని వారు చాలా బాగా నిర్వర్తించారు. వారు సహ సంపాదకులతో కూడా వారు చాలా ప్రేమగా మసలుకునేవారు.

వారు జీవితాంతం గురుభక్తితో లీనమై ఈ జ్ఞాన ప్రచారం చేసారు. వారి తోటివారు ఎప్పుడూ ప్రసన్నంగా ఉండాలని వారు ప్రయత్నించేవారు. 1979వ సంవత్సరంలో వారు ఈ భౌతిక శరీరాన్ని వదిలి నాశరహితునితో లీనమై ''అమర'' జీవులయ్యారు.

*అనువాదం : రజియా నిరంకారీ, హైదరాబాద్.*

# అమృతవాక్కు

**– డి. విజయ కుమారి, ఏలూరుపాడు**

08.02.2011న భీమవరంలో జరిగిన సంత్ సమాగంలో పూర్ణగురువు నిరంకారీ బాబా హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్‌గారి ప్రవచనం యొక్క తెలుగు అనువాదం.

సాధు సంతులకు ధన్ నిరంకార్. ఏడున్నర సం॥ తరువాత మళ్ళీ భీమవరం వచ్చి మిమ్మల్ని దర్శించుకునే భాగ్యం కలిగింది. ఇంతకు మునుపు ఆంధ్రప్రదేశ్ వచ్చినప్పుడు హైదరాబాద్, వైజాగ్ వంటి మహానగరాల్లో సమాగాలు జరిగేవి. ఈ మధ్య కాలంలో లోకల్ ప్రదేశాలైన నిజామాబాద్, కరీంనగర్, గుంటూరు, తణుకు కూడా రావడం జరిగింది. మీరంతా చక్కగా తెలుగులో సాంగత్యాలు జరుపుకుంటున్నారు. అలాగే జరుపుకోగలరు.

వేమన, పోతన వంటి మహాత్ములు సత్య దర్శనం చేసుకుని "మానవా నిద్ర నుండి మేలుకో, సత్యంతో యోగం అవుగాక" అని మానవునకు ప్రేరణాత్మక సందేశాలు ఇచ్చారు.

భగవంతుడు కణకణవాసి, సర్వంతర్యామి, సర్వశక్తి మంతుడు, త్రికాలుడు, ఆనంద స్వరూపుడు. భగవంతుడే సత్యవస్తువు, మన ఆత్మ పరమాత్మను తెలుసుకోవాలని తపిస్తుంది. చేప నీళ్ళలో ఉన్నప్పటికీ నీటికోసం తపించినట్లు.

మనం నీటిని జల్, పానీ, నీరు, తన్నీర్, వెళ్ళం అని ఎన్నో పేర్లతో పిలవచ్చు. పేర్లు వేరైనా పదార్థంఒక్కటే. పేరు ఉచ్చరించినంత మాత్రాన మన దాహం తీరదు. నీటి యొక్క స్వభావం తెలుసుకుంటే సరిపోదు. నీటిని నోటిలో వేసుకుని త్రాగాలి. అప్పుడే దాహం తీరుతుంది. అలాగే మనం ప్రార్థించే భగవంతున్ని తెలుసుకుని పూజించాలి. భగవంతుని యొక్క నిరంకార స్వరూపాన్ని గుర్తించి ధ్యానించాలి. సర్వ వ్యాప్తియైన పరమాత్మను మనం బ్రహ్మజ్ఞానంతో దర్శించగలం. జీవుడే శివుడు, ఆత్మే పరమాత్మ, ఈ వాక్యాలు జ్ఞానదృష్టి (అంతర్‌దృష్టి) ఉన్నవారే గ్రహించగలుగుతారు. ఈ జ్ఞానదృష్టి కలిగేటంత వరకు ద్వైతంలో ఉండటం వల్ల బేధ భావనలకు లోనవుతాం. మాయ తొలగనంత వరకు ద్వైతం ఉంటుంది.

చీకటి సమయంలో "వెలుగు – వెలుగు" అని పలికితే వెలుగు రాదు కదా. "వెలుగుతున్న దీపం" యొక్క చిత్రపటం. అక్కడ పెట్టినంత మాత్రాన చీకటిగదిలో వెలుగు వ్యాపించదు. చీకటి తొలగిపోదు. మనం దీపం వెలిగించాలి. వెలిగిన దీపమే అంధకారాన్ని తొలగిస్తుంది.

"శ్రద్దావాన్ లభతే జ్ఞానం" అన్నారు. అంటే ఎవరిలోనైతే బగవంతున్ని దర్శించాలనే తపన ఉంటుందో వారే బ్రహ్మజ్ఞానం పొందగలరు. సాధనతో భవ సాగరాన్ని దాటగలరు. మీరాబాయి విషయం తీసుకోండి. ఆమెకు భగవంతుని పట్ల బాల్యం నుండే అనన్యభక్తి, శ్రద్ధ, ప్రేమ ఉన్నప్పటికీ రవిదాస్ చెంత జ్ఞానం పొందిన పిదపనే తరించింది.

బ్రహ్మజ్ఞానంతో అజ్ఞానం నశిస్తుంది. అందుకే మానవులందరికీ చెప్పటం జరుగుతుంది. ఏమని? "నిజం తెలుసుకో. భగవంతుడు అందరివాడు, అందరిలోనూ ఉన్నాడు" అని. భగవంతుడు ఏ ఒక్క వర్గానికీ, వర్ణానికీ చెందినవాడు కాదు. భగవంతుడు మరాఠీ, సింధీ, పాకిస్తానీ... కాదు. ఈ ప్రపంచానికే

సృష్టికర్త ఆయన. సముద్రపు లోతుల్ని కొలవగలం (తెలుసుకోగం) కానీ మనం భగవంతుని శక్తి యొక్క లోతుని తెలుసుకోలేం. మనకు కేవలం ఆయన సృష్టిపై అవగాహన ఉంది. ఆయనపై కాదు. ఆయన గీసిన ప్రకృతి తెలుసు. కాని పెయింటర్ అయిన భగవంతుని గురించి బొత్తిగా తెలియదు.

సూర్యమండలం, పాలపుంతలు, గ్రహాలు అన్నీ ఆయన సృజించినవే. మనం ఈ పరమపిత పరమాత్మ ఈశ్వర నిరాకారుణ్ణి తెలుసుకోవాలి. ఎప్పుడైతే ఆయన్ని గుర్తిస్తామో ఉన్నదంతా భగవత్ స్వరూపంగా అనుభవ పూర్వకంగా తెలుసుకుంటాం. అసూయ, రాగద్వేషాల నుండి విముక్తి పొందుతాం. మానవాళికి ఈ ఎరుక కలిగేటంత వరకు ఈ యుద్ధాలు, హింస కొనసాగుతాయి.

మనం మనకంటే భిన్నంగా జీవించేవారిని, ప్రార్థించేవారిని సహించలేకపోతున్నాం. మనలో సహనశీలత్వం, సమన్వయత లోపిస్తున్నాయి. అల్లా వేరు, రాముడు వేరు, కృష్ణుడు వేరని తలచి బేధభావాలకు లోనై అడ్డుగోడల్ని నిర్మించు కుంటున్నాం. ప్రపంచవ్యాప్తంగా హింస ప్రబలమైంది. మనం ఎల్లవేళలా ప్రశాంత వాతావరణాన్ని అభిలషించాలి.

జ్ఞానంలో ఉన్నంతవరకు మనం పరిమిత జ్ఞానం వల్ల ఎన్నో సంకుచిత నమ్మకాలకు లోనవుతాం. దీనికి కారణం మనకున్న అవివేకం. ఇదే ద్వేషానికి, హింసకు పునాది. జ్ఞానంతో మనసుకి విశాలత్వం వస్తుంది. మనసు పరిపక్వత చెందుతుంది. ఈనాడు ప్రపంచంలో ధర్మం పేరు చెప్పి ఎన్నో హింసాకాండలు జరుగుతున్నాయి. ఎక్కడ చూసినా అల్లర్లు, కర్ఫ్యూలు ఎందుకంటే మనిషి మనస్సు ద్వేషపూరితమైంది. మనం ఈ శత్రుత్వం, ఈర్ష్యావైరాలు తొలగాలని కోరదాం. ద్వేషంతో కాకుండా మంచితనంతో ఈ జీవిత యాత్రను సాగిద్దాం. ప్రేమను పెంచుదాం. ప్రేమను పంచుదాం. మానవత్వాన్ని, శాంతిని నెలకొల్పుదాం. ఆత్మ యొక్క గమ్యం లేని పెనుగులాటకు స్వస్తి పలుకుదాం. దైవం ఒక్కడే. ఆయనే మన నిజతండ్రి. ఈ గుర్తింపుతో, దృష్టితో మనం జీవనం సాగిద్దాం. ఇది అందరి కర్తవ్యం. సత్యం యొక్క ఆవశ్యకతను అన్ని మత గ్రంథాలు తెలిపాయి. అందరూ మహనీయులు చెప్పేది ఇదే సత్యం లేకుంటే ముక్తి, మోక్షం దొరకవు. సత్య మార్గంలో నడిస్తే ఇహలోకంలో, పరలోకంలోనూ ఉద్ధరింపబడతాం. ఈ విషయాన్నే మహాపురుషులు యుగయుగాల నుండి ప్రబోధిస్తూ వచ్చారు.

ప్రాపంచిక విషయాలపై మంచి అవగాహన ఉండటం అవసరమే. వీటికంటే ఎన్నో రెట్లు విలువైన జ్ఞానాన్ని పొందడం ఎంతో అవసరం. నిత్యమైన సత్య వస్తువు యొక్క జ్ఞానం పొందడమే మానవుని ప్రథమ కర్తవ్యం. స్వామి వివేకానంద ఆధ్యాత్మిక ప్రగతి గురించి ఇలా అన్నారు. “Arise, Awake and stop not until the goal is reached”.

మానవా మేలుకో – గమ్యం చేరే వరకు విశ్రమించకు.

మానవుడు దారి తప్పి పరితపిస్తున్నాడు. మనసును ప్రేమతో నింపి ఈ జీవిత ప్రయాణం సాగించాలి. అమృతం గ్రోలుదాం. నిర్మలుడు, సరళుడు, సులభుడు అయిన భగవంతునితో యోగం చెందుదాం. నా తోడూ నీడా నీవే అని స్మరించుదాం. శంకరాచార్య భజగోవిందంలో చెప్పినట్లు అజ్ఞానంలో ఉన్న మానవుడు భగవంతునికి దూరమై భంగపడుతున్నాడు. గోవిందునితో ఐక్యమవటానికి యోగమివ్వడానికి కృషి చేయమని స్ఫూర్తినిస్తుంది. ఈ సత్యసందేశం సత్యయుగం, ద్వాపరయుగం, త్రేతాయుగం, కలియుగంలోనూ మహనీయులచే ఇవ్వబడుతుంది. దాన్ని ఆచరించి జన్మను సార్థకం చేసుకుందాం.

# పవిత్రప్రేమకు, పలకనిదేదీ వుండదు

- ఎస్. సీతామహాలక్ష్మి, కాకినాడ

సుందరహరదేవుని చూడండి. చూచిన హరదేవుని కొలవండి. కలియుగమందున వెలసిన దైవం, కనికరం చూపించె దైవము, నిగమాగమములకందని దైవం, నిఖిల జగములు ఏలే దైవం, వేదన రోదన బాపే దైవం, వేదార్థములను, తెలిపే దైవం, శాంతిని జనులకు ఇచ్చే దైవం. శరణని పలికినచేరే దైవము. కానుకలేవీ కోరని దైవం. గురుదేవుడు కామితార్థము ఇచ్చే గురువు. బ్రహ్మము తానని పిలిచిన పలికే దైవము. మన హరదేవుని కొలవండి, తలవండి, పిలవండి -

పద్యం మనసులోని భావంబు మంచిదైన
కలుగు తీరును ఫలసిద్ధి కార్యమందు
మనసులోని భావంబు మలినమయిన
ఫలము కూడ మలినమగును

కథ : దొరలైన దొంగలైన ప్రతి ఒక్కరిలోనూ ఒకే ఒక సర్వాంతర్యామి ఉంటారన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే వ్యక్తులలో గల సర్వాంతర్యామిని మనప్రేమతో, కదిలించాలి. పవిత్ర ప్రేమ ప్రయోగం వల్ల ఎంతటి కఠిన హృదయులైన ప్రియతములుగా మారిపోతారు. ఒకప్పుడు శారదామాత తమ బృందముతో జయరాంబతి నుండి కలకత్తాకు నడిచి వెళుతున్నారు. ఒక చిట్టడవి గుండా ప్రయాణం సాగుతుంది. అది దొంగలు తిరిగే ప్రదేశమని. ఆ బృందంలోని వారికి తెలుసు. అందువల్ల అందరూ తొందర తొందరగా నడిచి చీకటిపడేలోపుగా అడవి దాటి వెళ్ళాలని ఆత్రుతతో నడుస్తున్నారు. శారదామాత వారితో సమనంగా నడవలేక, వెనుకబడి పోయారు. మెల్లమెల్లగా కనుచీకటి పడింది. తనతో వచ్చిన వాళ్ళంతా పిలిచిన వినబడనంత దూరమవ్వడంతో శారదామాత ఒంటరిగా నడుస్తున్నారు. ఆసందే చీకటిలో ఒక బలిష్టమైన ఒక నల్లని వ్యక్తి చేత దుడ్డు కర్రపట్టుకుని ఆమెవైపే వస్తున్నాడు. అతను దొంగ అని మాత నిర్ధారణ చేసుకొన్నారు. ఆవ్యక్తి మాత దగ్గరకు వచ్చాడు. “బాబాయి నేను శారదామాతను మీ అల్లుణ్ణి కలుసుకోవడానికి దక్షిణేశ్వరం వెళుతున్నాను. మావాళ్ళు వేగంగా నడిచి ముందుకు పోతున్నారు. నేనిలా వెనుకబడి పోయాను. ఏం చెయ్యాలా అని ఆలోచిస్తుంటే ఆ భగవంతుడే నిన్ను ఇక్కడికి పంపాడు” అంది. ఆ పవిత్ర హృదయం నుండి వచ్చిన అమాయకపు మాటలు. బాబాయ్ అనే పిలుపులో ఆర్ద్రత, అతడిలో మార్పు కలిగింది. ఆ క్షణమే అతడిలో దుష్టత్వం పోయింది. ప్రేమ ఉద్భవించింది. దోచుకోవడానికి వచ్చిన దొంగ బాబాయిగా మారిపోయాడు. పిన్ని నీకు తోడుగా ఉంటుందని చెప్పి ఆమెను తన ఇంటికి తీసుకు వెళ్ళాడు. ఆ దంపతులు ఆ రాత్రికి శారదామాతకు ఆతిథ్యమిచ్చారు. మరునాటి ఉదయం ఆమెను వాళ్ళ బృందంతో కలిసేవరకు సాగనంపారు. ప్రేమ ప్రదర్శన వల్ల దయాదాక్షిణ్యాలు ఉండని దొంగకు క్రౌర్యం పోయి ప్రమోదమైంది. అందుచేతనే పవిత్ర ప్రేమకు పలుకనిదేది వుండదు అన్నారు శ్రీ రామకృష్ణ పరమహంస.

**పద్యం పలుకులేమహరుచికరములు**
**పలుకులే పరిమళ పూతలు**
**పలుకులే మధుర మకరందదారలు**
**పలుకులే మానవునికి సిరిసంపదలిస్తాయి**

# కఠోపనిషత్, ముముక్షులైనవారు

*- వి. నాగభూషణం, తాడేపల్లిగూడెం*

చదువవలసిన దివ్యగ్రంథము, యమ ధర్మరాజు నచికేతుని వైరాగ్యాది గుణములనుచూసి సంతోషించి ఆత్మజ్ఞానము ఉపదేశించుటకు తగినవాడని తలంచి చెపుచున్నారు. అనేక జనులలో ఒక్కడు మాత్రమే ఈబ్రహ్మజ్ఞాన విషయములను వినుటకు ఆసక్తి కల్గియుండును. అదియు దుర్లభము. బ్రహ్మజ్ఞానం తెలుసుకొనుటకు ఆసక్తికలవాడు దొరుకుట దుస్తరము. అట్టి సమస్త విషయములలో కుశలుడుగా యుండవలెను. ఓ నచికేతుడా! ఏ యొక్క ఆత్మను తెలుసుకొనుటకు యిచ్ఛగలవాడవై యున్నావో అట్టి ఆత్మదర్శనం బహుప్రయాస పడినచో గాని సిద్ధింపదు. ఏలన, నిగూఢమై యుండుట చేతను అనేక విషయ విజ్ఞానముల చేత ఆవరించబడిన బుద్ధి గుహలో స్థితిగల వాడగుట చేతను ఆత్మదర్శనం బహుదుర్లభం. రాళ్ళు కంపలు మొదలగు అనేక విధములగు దుర్ఘటనములచే ఆవరించబడిన చీకటి గల కొండ గుహలలో నుండు రత్నమును గ్రహింపనెంత ప్రయాసమో అట్టి ప్రయాస ఇందు కలదు. గుహల చుట్టు ప్రక్కల వ్యాఘ్రసింహాది భయంకర జంతువులచే నిండియున్నట్లు మనోదృష్టి వృత్తాలచే అచ్ఛాదితమై యున్నది. మరియు ఈ ఆత్మయే పురాణ పురుషుడు అతడే దేవుడు. ఆధ్యాత్మయోగాదిమిష చేత అతనిని ధీరపురుషుడు తెలిసికొన్నవాడై హర్షశోకములను దాటి నిత్యసుఖమును పొందుచున్నాడు నచికేతుడు. ఓ మృత్యుదేవా అట్టి విషయమును వినుటకు యోగ్యుడనని తమకు తోచునేని ఏ ఆత్మతత్త్వమును తాము దర్శించియున్నారో అట్టి ఆత్మ వస్తువును నాపై కరుణించి ఉపదేశింతురు గాక! అపుడు యమ ధర్మరాజు నచికేతునకు ఆత్మను గూర్చి ఎరుకపరిచెను. నచికేతుడు మృత్యరహితమైన ఈ బ్రహ్మవిద్యయు, సమగ్రమైన యోగవిధానము లభించిన వాడయ్యెను. అనంతరం బ్రహ్మప్రాప్తుడును విరజుడును, మృత్యురహితుడును అయ్యెను. మరి ఎవడైతే ఈ ప్రకారంగా జ్ఞానయోగంతో కూడిన ఆ ఆత్మవిద్యను అనుష్టానముతో పొందకలుగునో అట్టి వాడున్ను ఆ ఆత్మతత్త్వమును అనగా పరబ్రహ్మమును పొందును. నచికేతునకు ఉపదేశించిన ప్రకారం అనుష్టించు మానవుడెవడైనను బ్రహ్మసాక్షాత్కారమును పొందగలుగును. సంశయము లేదు. పైవిధముగా యమధర్మరాజు నచికేతునకు బ్రహ్మజ్ఞానోపదేశము గావించిరి.

సాధు మహాత్ములారా! మన నిరంకారీ మిషన్‌లో యుగద్రష్ట శ్రోత్రియ బ్రహ్మనిష్టులై గురుపీఠమునందు విరాజమానులైన శ్రీశ్రీశ్రీ సద్గురు బాబా హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్‌గారు కూడా ముముక్షత్వం యున్నవారికి జ్ఞానోపదేశము చేయుచున్నారు. పూర్వము అనేక పరీక్షలు గావించి సాధకుని అంతఃకరణను బట్టి ఉపదేశం చేసేవారు. ఈ కలియుగంలో మన యుగద్రష్ట అయిన గురుదేవులు అడిగిన వెంటనే జ్ఞానోపదేశం చేయుచునే ఉన్నారు. వారి అంతః కరణమును బట్టి వారు ఉద్ధరణ పొందుతారో అనే భావంతో లోక కళ్యాణము నిమిత్తం తనువు, ధన, మనస్సులచే నిరంతరం ఈ ప్రచారయాత్ర సాగుచున్నది.

మన నిరంకారీ మండలిలో మహాత్ములు ఉద్యోగ విరమణ కాగానే ఎ.సి. రూముల్లో కూర్చుని టి.వి.లు దర్శించుటకు అవకాశం ఉన్నా కూడా వాటిని విడనాడి జ్ఞానప్రచారయాత్రలో ఎన్ని క్లేశాలున్నప్పటికీ ఆఖరి శ్వాసవరకు గురుమార్గమును

విడువక నిరాకార నిర్గుణ బ్రహ్మములో మనస్సును ఏకాగ్రపరిచి జీవితాన్ని సాగించుచున్నారు. మన బాబాజీగారు సత్సంగములు, మినీ సమాగములు సమాగముల ద్వారా తమ సందేశమును వినిపించు చున్నారు. సద్గురు మరియు సంత్ మహాత్ముల ప్రవచనములు వినుట వలన మానవునకు మనస్సులో ముముక్షత్వం కలుగుతుంది. అందు వల్లనే మన నిరంకారీ మండలిలో ఆధ్యాత్మిక సౌరభం ప్రతి నిత్యం వెదజల్లబడుచునే యున్నది. అది ఆస్వాదించే మనస్సు కావాలి.

ఉదా॥ తులసీదాస్ మహారాజ్ తన భార్యామణి యగు రత్నావళి ప్రబోధముచే అరణ్యమునకేగి పరబ్రహ్మయోగమును సాధించి తులసీరామాయణం రచించిరి. అదే బాణీలో మన నిరంకారీ భక్తులు దినదినాభివృద్ధి చెందుచున్నారు. అంటే గురుజ్ఞానము చాలా శ్రేష్టమైనది, రహస్యమైనది. గోప్యమైనది. మనము ఎన్ని శాస్త్రములు ఉపనిషత్‌లు వేదములు భగవద్గీతాది గ్రంథములు పఠించిననూ శ్రవణము చేసినప్పటికీ గురుబోధ లేనిదే అర్థము కాదు. మనము ఈ ఆధ్యాత్మిక మార్గంలో యుంటూ నిత్యం విచారణ బలము పెంచుకొనుచు నేనెవరిని? నా వాస్తవరూపమేది? ఎక్కడినుండి వచ్చితిని! ఎక్కడకు వెళ్లాలి! అను జిజ్ఞాస కలిగియుండాలి. నేను మనస్సునా? బుద్ధినా? ఇంద్రియా సంభూతిడినా? విచారణచే ఇది కాదు ఇది కాదు అంటూ బ్రహ్మములోనే రమించగలము. ప్రాపంచిక విషయములందు నటించాలి. పరబ్రహ్మ బావనలో జీవించాలి. అమూల్యమైన మానవ జన్మ లభించిందంటే మనం ఎంతో ధన్యులము. బోధ గురువును ఆశ్రయించి పురుష ప్రయత్నముచే లక్ష్యాన్ని సాధించాలి. (ముముక్షత్వం) అంతేకాని భోగలాల సత్వములో మునిగి నిస్సారమైన సంసారాబ్దిలో మునిగి జనన మరణ వలయంలో చిక్కుట మంచిదా! శ్రీహరిని దర్శించి నిశ్శబ్ద స్థితిలో యుండుట మంచిదా ఎవరికి వారే ఆలోచన చేసినట్లయితే మనకీ సమాధానం స్పురించును.

ఉ॥ గజేంద్రుడు మకరితో పోరాడి పూర్వపు జన్మ స్మృతి వలన శ్రీహరిని ఒక్కసారి స్మరించగానే మకరి బారినుండి తప్పించుకొనగలిగెను. మనము కూడా గురుచరణాలను ఆశ్రయించుటచే గోవిందుని పరిచయం కలుగును. మనము నిరంతరం బ్రహ్మ చింతనలో ఉంటూ గురువిచ్చిన 5 ప్రమాణములు ఆచరించుచూ సేవ, సత్సంగము, స్మరణ చేస్తూ పట్టువదలక మనము ఈ జ్ఞాన మార్గమును ఎన్ని కష్టాలు వచ్చి నష్టాలు వచ్చిన ద్వందాలకు అతీతంగా ఈ మనస్సును నియమించాలి. పురుష ప్రయత్నముచే మనము నిరంతరం బ్రహ్మ భావనలో మన మనస్సును వినియోగించాలి. దానిని విచారణ వైరాగ్యము, వివేకము అభ్యాసముతో మనము సాధించాలి. జ్ఞాననేత్రముతో బ్రహ్మాన్ని దర్శించాలి. నామ రూపాత్మకమైన సర్వ ప్రపంచాన్ని బ్రహ్మంగా దర్శించాలి. తాబేలు ఏదైనా అలికిడి అయినప్పుడు తన అవయవములు లోనికి ముడుచుకొనిన విధంగా మన ప్రవర్తన యుండాలి. ఎప్పుడు మన మనస్సును గమనించాలి.

మన ఆలోచనని గమనించాలి. చివరకు మనస్సు పరబ్రహ్మంలో మిగిలిపోవును. ఈవిధంగా నడవాలి అంటే గురుముఖఃతా సత్సంగం చేసి శ్రవణము చేసినట్లయితే మనలో ఆత్మికశక్తి కలుగును. మహాత్ముల ఇలా అంటున్నారు. పైనున్న పక్షియొక్క రెక్కల కాంతి క్రిందనున్న పక్షిపై పడగానే ఎంతో శాంతి నిర్మలత్వం నిశ్చలత్వం కలిగి ఇంకా పైపైకి వెళ్ళగానే రెండూ ఒక్కటైనవి. అంటే ఉన్నది ఒక్కటే అదియే బ్రహ్మం ఉన్నది ఒక్కటే నిరాకారము. మహాత్ములు ఎన్నో రకరకాలుగా ఎన్నో యుక్తుల ద్వారా మనలను ఉద్ధరించుచున్నారు. క్రొవ్వొత్తి ఏ

విధంగా కరిగి వెలుగునిస్తుందో అదే విధంగా అహర్నిశలు శ్రమను లెక్కించక మహాత్ములు గురుజ్ఞాన మార్గంలో పయనించుచున్నారు.

అదియు మన నిరంకారీ మండలి ఘనత. మనమేదైనా పొరపాటు చేసినచో ధన నిరంకార్ మహాత్మా అని రెండు చేతులు జోడించి నమస్కరించు చున్నారు.

గురుమార్గంలో అటువంటి వెసులుబాటు ఉన్నది. మహాత్ములు ఎన్నో వేదాంత రహస్యములు చెప్పుచున్నారు. కాని మనము మనస్సు పెట్టి వాటిని సూక్ష్మాన్ని గ్రహించినట్లయితే, ఎంతో ఆత్మలాభాన్ని పొందగలము. ఇది ముమ్మాటికీ సత్యం, మన నిరంకారీ మిషన్‌లో ఎందరో మహాత్ములు ఆచరణీయ జీవితం గడుపుచున్నారు. వారియొక్క అడుగుజాడల్లో వారిని ఆదర్శంగా తీసుకుని మనము పయనించినచో మనకు అటువంటి స్థితి కలుగుతుంది. మనకుగా తెలియకపోయిననూ ఎదుట మహాత్ముల యొక్క ఆచరణ గమనించినచో మనము ధన్యులమగుదుము.

మనము సత్యశాస్త్ర పఠనము గురుముఖఃతా శ్రవణము చేయుట వల్ల సూక్ష్మాంశములను గ్రహించగలుగుచున్నాము. ఇది కూడా పూర్వజన్మ సుకృత ఫలమే. మనము ఎప్పటికప్పుడే విచారణ బలమును పెంచుకుని విషయవిరక్తి కలిగి పరబ్రహ్మమునందు అనురక్తి కలిగియుండుటకు ప్రయత్న పూర్వకంగా సాధన చేసి తరించాలి. ముందు మనకు కృషి ఉండాలి. కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు అన్నారు మహాత్ములు. మనమందరం గురుమార్గంలో యున్నాం. మనకు భయం లేదు. మోహం లేదు. శోకం లేదు. మనకు తోడుగా రమించిన ఈ రాముడున్నాడు అను దృఢ విశ్వాసముతో నిరంతరం పరబ్రహ్మంలోనే యున్నాము. అను వివేకం కలిగి గురువుయందు అపారమైన భక్తి విశ్వాసములు కలిగి మనకు ఇచ్చిన బ్రహ్మ జ్ఞానము సత్యమను బావనతో ఆఖరి శ్వాసవరకు బ్రహ్మస్మరణలో మనమందరం మిగిలిపోవాలని దాసుని ధృఢ సంకల్పము

## భక్తిగీతం - 2. సద్గురు తోడు

*- లేములవాడ విజయ్‌కుమార్, జగిత్యాల*

*వరుస:- స్వాతంత్ర్యం*

**హరదేవా - గురుదేవా నిను చూడాల మాటాడాలి మనసారా ॥2॥**
**సంతుల కొరకు ఢిల్లీ నగరమున, వెలిసితి వోయి సద్గురు బాబా ॥2॥**

**1. నిన్నే నేను నమ్మితి బాబా నన్ను కాపాడగా రావా ॥ హరదేవా ॥**
**నీ నగుమోము చూసిన చాలు - నీకు సాటి ఎవ్వరు లేరు ॥2॥**

**2. నిన్నే వేడితి నా మొర వినవా - నీవుగాక నాకెవరయ్యా ॥2॥**
**దేవా దేవా సద్గురు దేవా పరుగు పరుగున రావా ॥ హరదేవా ॥**

**3. నిరంకారుణ్ణి చూచిన చాలు - బ్రహ్మజ్ఞానం పొందిన చాలు**
**సద్గురు తోడే నాకు చాలు - ముక్తి నొసగ రావా ॥హరదేవా॥**